ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone: 1343

మీ అభిమాన
పాపులర్ షూ మార్ట్
బ్రాంచీలు: గాంధీచౌక్-తెనాలి, మెయిన్‌రోడ్-ఏలూరు, అరండల్ పేట-గుంటూరు, శివాలయం వీధి-విజయవాడ-1.
కరోనా, కాన్పూరు, గోల్డ్‌ఫీల్డ్, స్పాంజ్, లెదర్, కాన్వాస్, రబ్బరు బూట్లు, చెప్పులు పిన్నలకు, పెద్దలకు స్త్రీలకు సరసమైన ధరలకు దొరకును.
ఒకసారి మా షాపుకు దయచేయ ప్రార్థన

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
ఫోన్ నెం. 704
శ్రీవిజయరైస్ కంపెనీ గవర్నరుపేట విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 243 | విజయవాడ, మార్చి 16, 1963 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

మద్య నిషేధాన్ని ఉల్లంఘించే వారికి కఠినతర శిక్షలు

చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

ఆత్యయికస్థితి కారణంగా ప్రస్తుత విధానంలో మార్పు వుండబోదని శ్రీ అప్పారావుగారి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

మద్య నిషేధాన్ని ఉల్లంఘించేవారిని తీవ్రంగా శిక్షించే నిమిత్తం మద్యనిషేధం చట్టాన్ని సవరించాలన్న ఒక ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎక్సయిజ్ శాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు అసెంబ్లీలో చెప్పారు.

ఎక్సయిజ్, ప్రొహిబిషన్, సాంఘిక సంక్షేమ శాఖల పద్దులను శ్రీ అప్పారావు నేడు అసెంబ్లీలో ప్రతిపాదిస్తూ, కృష్ణా జిల్లాలో పైలట్ స్కీమును ప్రవేశపెట్టే విషయాన్నిగురించి, ప్రొహిబిషన్ నేరాలను తగ్గించడానికై స్వచ్ఛంద సేవకులు ఈ స్కీముకు తోడ్పడే విషయాన్ని గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన జరపుతున్నదని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 432 నీరా సంఘాలు వున్నవని వీటి సంఖ్యను పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ సంఘాలను వేలం వేసేనిమిత్తం ఒక పథకాన్ని రూపొందిస్తున్నామని, దానివల్ల అదనపు ఆదాయం లభించ గలదని ఆయన అన్నారు.

1962-63 సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలోని కల్లు దుకాణాలను వేలం చేయగా 4,66,17,264 రూపాయలు వచ్చినవని, 1961-62 లో కంటే 1962-63 లో 40 లక్షల రూపాయలు ఎక్కువ వచ్చినవని ఆయన చెప్పారు. దీనికి కారణం వన్నువల్ల రెండుకోట్లకు పైగా ఆదాయం వచ్చిందని ఆయన అన్నారు.

నారాయణగూడా, కామా రెడ్డిల లోని ప్రభుత్వ డిస్టిలరీల వల్ల 1961-62 లో 29 లక్షల రూపాయల లాభం చేకూరినదని ఆయన చెప్పారు.

1959 నాటికి ఎక్సయిజ్ బకాయిలు 3,66,99,000 రూపాయల మేరకు వున్నవని వీటి వసూలుకు ప్రత్యేక నిబ్బందిని నియమించామని ఆయన అన్నారు.

దాని పలితంగా 2.9 బకాయిల మొత్తం 2.9 కోట్ల రూపాయల మేరకు దిగిపోయిన దని. దీని వసూలుకు కూడా ప్రభుత్వం తగు చర్యలను తీసికొంటున్నదనిఆయన అన్నారు.

ఆల్కహాల్‌పై గాలన్‌కు 70 రూపాయల చొప్పున ఎక్సయిజు సుంకాన్ని విధించారని, అలాగే డినేచర్ స్పిరిట్ పై గ్యాలన్‌కు ఒక రూపాయిని విధిస్తున్నామని ఆయన చెప్పారు.

మందులు, సౌందర్య పోషక సాధనాల తయారీలో వినియోగించే ఆల్కహాల్ పై కూడా కేంద్రం కట్టానికి అనుగుణంగా సుంకాన్ని విధిస్తున్నామని ఆయన అన్నారు

మందులు, సౌందర్యపోషక సాధనాల ఉత్పత్తి అమ్మేసారికి వాటిలో ఆల్కహాల్ లేని పక్షంలో అది వస్తువుల తయారీ సమయంలోనే వినియోగింపబడుతుందని. దీనితో ఈ వస్తువులపై ఎటువంటి సుంకాన్ని విధించడానికి వీలులేదని. అందువల్ల వస్తువుల విషయంలో గ్యాలను ఆల్కహాల్ వినియోగంపై 70 రూపాయలను విధిస్తున్నామన ఆయన వివరించారు.

ఈ సుంకం చాలా ఎక్కువగా వున్నదని ఇలా అయితే పరిశ్రమలు అభివృద్ధి చెందజాలవని పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వం వద్దకు రాయబారం వచ్చారని ఆయన చెప్పారు.

పరిశ్రమలలో వినియోగించే ఆల్కహాల్‌పై సుంకాన్ని విధించే విషయాన్ని గురించి పరిశీలన జరపి తగు నిపారమలను చేయడానికి ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన వెల్లడించారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

మన గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా వుండాలని హోం మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15 — కాశ్మీర్, తదితర సమస్యలపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఎట్టి పరిష్కారం కుదిరినా అది మన గౌరవ ప్రతిష్ఠలకు అనుగుణంగా వుండాలని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నిన్న చెప్పినట్టు తెలుస్తున్నది.

హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ స్థాయీసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ మంచినే ఇండియా ఎప్పుడు కోరుతున్నదని అయితే యీ ఉభయ దేశాలమధ్య ఎలాంటి ఒప్పందం జరిగినా అది యింతకు ముందు పేర్కొన్న సూత్రాలకు అనుగుణంగానే వుండాలని అన్నారట.

రాష్ట్రంలో వృద్ధులకు పెన్షన్ సౌకర్యం

కిందటి ఏడాది 7 లక్షలుమంజూరుచేయగా 50 వేలు ఖర్చు అయినట్టు మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

కిందటి సంవత్సరం వృద్ధుల పెన్షన్ స్కీము కింద ఏడు లక్షలు కేటాయించగా యాభై వేల రూపాయల సొమ్మును మాత్రమే ఖర్చు చేసినట్టు ఆర్థికమంత్రి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, హైదరాబాద్ నగరంలో 68 దరఖాస్తులు రాగా, 24 మందికి గ్రాంటు మంజూరు చేశారని. 44 దరఖాస్తులు ఇంకా పరిశీలనలో కలవని ప్రకటించారు.

మొత్తం రాష్ట్రంలో వచ్చిన దరఖాస్తుల సంఖ్య గురించి ప్రస్తావించగా, మొత్తం 415 దరఖాస్తులు వచ్చాయని, 229మంజూరైనవని, 70 పెండింగ్‌లో వున్నవని, 116 కలెక్టర్ల పరిశీలనలో వున్నవని మంత్రి చెప్పారు.

ఒక దరఖాస్తు పెట్టుకుని 14 మాసాలు అయినా దాని పై ఎట్టి చర్యను తీసికొనక పోవడానికి కారణమేమిటని ప్రశ్నించగా, బహుశా అది పరిశీలనలో వుండవచ్చునని మంత్రి బదులు చెప్పారు.

ఈ పథకం అమలును వేగం చేయడానికి తాను లోగడ ప్రకటించిన సూచనలను మంత్రి పునరుద్ఘాటించారు.

తెలంగాణాలో ఎక్సయిజ్ బకాయిలు

ఎక్సయిజ్, మద్యనిషేధ శాఖల మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తెలంగాణా ప్రాంతంలో మూడు కోట్ల రూపాయల మేరకు ఎక్సయిజు బకాయిలు ఇంకా వసూలు కావలసివున్నదని. ఈ బకాయిలను త్వరితంగా వసూలు చేయడానికి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామని. ఈ బకాయిల బోలీస్ తర్వ కాలంనాటి వని మంత్రి ప్రకటించారు.

ఈబకాయిల వసూలలో ఆలస్యంగురించి లాభాలు ఆర్జించి పన్నులకట్టకుండావున్నవారి వల్ల మెత్తదనం చూపడం గురించి పెద్దమంది సభ్యులు అనుబంధ ప్రశ్నలు అడిగగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జోక్యం కలిగించుకొని యీబకాయిలు యెప్పటివోనవి వాటిని ఎవ్వరినుంచి వసూలుచేయాలో కూడా తెలియకుండా వున్నదని. ఏమైనప్పటికీ యీ బకాయిలను పూర్తిగానే వసూలు చేయదలిచామని. అందుకు కృషిజరపుతున్నామని తెలిపాడు.

ఈవిషయంలో కఠినతర్యలు తీసికొనవలసిందేనని. మరొక అరగంటలోనే ఈ విషయాన్ని గురించి రెవిన్యూ అధికారులతో తాను చర్చ జరపవున్నానని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

మురికిపేటల నిర్మూలన

మురికిపేటల నిర్మూలనకు సమస్త చర్యలను తీసికొంటున్నామని ఈ విషయమై ఇటీవలనే హైదరాబాద్‌లో ఒక గోష్ఠి కూడా నిర్వహించామని మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఏ. వెంకట్రామయ్య నేడు అసెంబ్లీలో శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

జిల్లాల నుంచి స్కీములను పంపితే హైదరాబాద్‌లో ఆమోదం చేయడం జరగబోదని సభ్యులకి మంత్రి హామీ నిచ్చారు.

రోడ్ల ప్రక్కల వున్న మురికిపేటలను తొలగించి, అక్కడే పెట్రోల్ బంకులు పంపిణీ చేయడానికి మునిసిపాలిటీలు అనుమతి ఇస్తున్నవని. గుంటూరులో అలాగే జరిగిందని శ్రీ వి. శ్రీకృష్ణ అన్నారు.

శ్రీ వాకాలాల: కలపవర్తకులు రోడ్ మార్జిన్‌ల పంకు ఆక్రమించుకొని, రాకపోకలకు ఆటంకం కలిగిస్తూవుంటే ఎట్టి చర్యను తీసికొనలేదు ఎందుచేతనండి?

మంత్రి: గుంటూరులో అట్టి ఆక్రమణలు వున్నవని నాకు తెలుసు కాని, మునిసిపాలిటీ ఏదైనా చర్యతీసికొంటే వారు కోర్టులకు పెడుతున్నారు.

ప్రెసిడెంట్ కెనెడీ యూరప్ పర్యటన

జూన్‌లో సంభవం

వాషింగ్టన్, మార్చి 15—ప్రెసిడెంట్ కెనెడీ యూరప్ పర్యటన గురించి వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేస్తూ, వ్రస్తుత కార్యక్రమం ప్రకారం ఆయన రోమ్, బాన్‌లు మాత్రమే సందర్శిస్తారని. అయితే, మార్పులకు అవకాశం లేకపోలేదని, కాని అట్టి సూచనలు ఇప్పుడు ఏమీ కనిపించడంలేదని తెలిపారు.

ప్రెసిడెంట్ కెనెడీ యూరప్ పర్యటన తేదీ ఇంకా నిర్ణయం కాలేదని ఆయన అన్నారు.

అయితే, జూన్ రెండవ అర్ధ భాగంలో ప్రెసిడెంట్ కెనెడీ. యూరప్ పర్యటనకు వెళ్ళవచ్చునని ఇక్కడ అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

నదీజలాల సమస్య పరిష్కారం సాధన

ఆర్గురు పార్లమెంటు సభ్యులు కృషి చేస్తున్నట్టు వార్త

బెంగుళూరు, మార్చి 15—ప్రధాని నెహ్రూతోను, ఇతర కేంద్రమంత్రులతో తాను జరిపిన చర్చలలో కృష్ణా, గోదావరి జలాల వివాదం విషయంలో మైసూరు ప్రభుత్వం వైఖరి గురించి తెలియజేశానని, న్యాయం తమ పక్షానే వున్నదు తాను భావిస్తున్నానని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

గుల్షాతీ కమిషన్ నివేదికపై కేంద్రం నిర్ణయం ఈ నెలాఖరులోగానే ప్రకటించ బడగలదని ఆయన అన్నారు.

ఇలా వుంగా ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్రాలకు చెందిన ఆరుగురు పార్లమెంటు సభ్యులు అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని సాధించడానికి యత్నిస్తున్నారు. వారి నివేదిక మార్చి 20 వ తేదీ నాటికల్లా సిద్ధం కాగలదట. ఈ నివేదికను తాము తగు రీతిలో పరిశీలించగలమని శ్రీ నిజలింగప్ప అన్నారు.

విజయపురి మీదుగా ఖాజీపేటకు రైలు

పథకాన్ని రైల్వేబోర్డుకు పంపినట్టు అసెంబ్లీలో మంత్రి అలీఖాన్ ప్రకటన

రోడ్ల నిర్వహణ నిధుల కేటాయింపు విషయంలో ఆంధ్రకు అన్యాయం జరిగినట్టు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

రైల్వే బోర్డు కోరిన రీతిగా, నెల్లూరు నుంచి ఖాజీపేట వరకు నాగార్జునసాగర్ మీదుగా కొత్త రైలు మార్గాన్ని నిర్మించడానికి ఒక పథకాన్ని రూపొందించి పంపించామని భవన నిర్మాణ శాఖ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో చెప్పారు.

భవన నిర్మాణ శాఖ పద్దుపై అసెంబ్లీలో జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ, పథకాన్ని అమలు పరచడం ఆర్థికంగా సాధ్యం కాగలదని అన్నారు.

రైల్వేసౌకర్యాల విషయంలో మొదటి మూడు ప్రణాళికలలో ఆంధ్రకు చాలా అన్యాయం జరిగిందని. నికిందరాబాద్ కేంద్రంగా ఆంధ్రకు ప్రత్యేకంగా రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలం క్రితమే సూచించిందని కాని రైల్వే బోర్డు మొదట్లోదానిని తిరస్కరించినదని ఆయన అన్నారు.

అయితే ఈ మధ్యనే రైల్వే మంత్రి ఈ విషయాన్ని పరిశీలించ గలమని సుముఖంగా సమాధానమిచ్చారని, కేంద్ర మంత్రితో చర్చలకు వచ్చేనెలలో ఢిల్లీ వెళ్ళనున్నామని ఆయన తెలియ జేశారు.

రోడ్లు విషయాన్ని గురించి వ్రస్తావిస్తూ, రోడ్లు మరమ్మత్తు నిర్వహణ కార్యక్రమాల అమలుకు కావలసిన కనీసపు సొమ్ము కూడా మూడవ ప్రణాళికలో లభించక పోవడం శోచనీయమని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళికలో రోడ్లకై 20 కోట్ల రూపాయలను కేటాయించాలని కోరితే అరకోట్ల రూపాయలు మాత్రమే మంజూరయినవని దానివల్లను, ఆత్యయిక పరిస్థితి వల్లను రోడ్ల నిర్వహణకు మొత్తం కేటాయింపు జరగలేదని ఆయన అన్నారు.

భవన నిర్మాణ కార్యక్రమాలను కూడా వాయిదా వేయవలసి వచ్చినందుకు ఆయన తన విచారాన్ని ప్రకటించారు.

కొన్ని రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని కేంద్రాన్ని కోరామని ఆయన వెల్లడించారు.

500 మంది రోడ్ల మేస్త్రీలను, ప్రభుత్వ సర్వీసులోనికి తీసికొన్నామని, మిగిలిన వారి విషయం పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు

మంత్రి ప్రసంగం తర్వాత సభవారు పద్దును ఆమోదించారు.

కృష్ణా బరాజ్ క్రింద సాగు అయ్యే భూముల నీటి తీరువ రేట్లు

—రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

కృష్ణా బరాజ్, దానికి సంబంధించిన ఇతర చిన్న తరగతి పథకాల క్రింద సాగు అయ్యే భూములపై విధించిన నీటి తీరువా రేట్లను ప్రభుత్వం ప్రకటించింది.

దీని ప్రకారం ఒకే మాగాణి వంట వండే మెటభూములపై ఎకరానికి 15 రూపాయలు. మెట్ట వంటలు వండే మెట్టభూములపై ఎకరానికి వది రూపాయలు వసూలు చేస్తారు.

రెండు వంటలు వండే భూములనుంచి 22 రూపాయల 50 నయాపైసలను వసూలు చేస్తారు. తరగతులవారీగా నీటితీరువా రేట్లను విధిస్తారు. అంతేకాకుండా సాగులోనికి వచ్చిన అయిదవ సంవత్సరంనుంచి పూర్తి రేట్లను వసూలు చేస్తారు.

నీటి సప్లయ్ కావలసినవారు మొదటి వంటకు ఏ బదర 15 వ తేదీ లోగా, రెండవ వంటకు నవంబర్ 15 వ తేదీ లోగా తహసిల్దారుకు దరఖాస్తు చేయవలసి వుంది.

ఇండియా- పాకిస్తాన్ సరిహద్దు వివాదాలు

మంత్రుల స్థాయి సమావేశంలో పరిశీలనకు అంగీకరించినట్టు స్వర్ణసింగ్ ప్రకటన

అస్సాం, త్రిపురలలోకి పాక్ పౌరుల అక్రమ ప్రవేశం విషయమై కూడా చర్చలకు నిర్ణయం

కలకత్తా, మార్చి 15—

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య అపరిష్కృతంగా వున్న సరిహద్దు వివాదాలను గురించి మంత్రివర్గ స్థాయిలో చర్చించడానికి ఉభయ దేశాలు అంగీకరించినందుకు సర్దార్ స్వర్ణసింగ్ నేడిక్కడ తన సంతృప్తిని ప్రకటించారు.

శ్రీ స్వర్ణసింగ్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఉభయ దేశాలమధ్య అపరిష్కృతంగా వున్న సమస్యల విషయంలో ఎటువంటి వివాదంలేని ఈ సమయంలోనే ఆ సమస్యలను పరిష్కరించుకొనడం ఇండియా, పాకిస్తాన్‌లకు శ్రేయోదాయకమని అన్నారు.

అస్సాం, త్రిపురలలోని పాకిస్తానీ జాతీయుల అక్రమ ప్రవేశాన్ని గురించికూడా మంత్రివర్గ స్థాయి సమావేశంలో చర్చించాలన్న నిర్ణయానికి ఆయన తన హర్షాన్ని ప్రకటిస్తూ దీనికి ఉభయ ప్రభుత్వాలు సంతృప్తికరమైన పరిష్కారమార్గాన్ని సాధించవలసి వుందని చెప్పారు.

సరిహద్దు వివాదం, అక్రమ వలసలను గురించి ఒకే మంత్రివర్గ స్థాయి సమావేశంలో చర్చించగలమని ఆయన అన్నారు.

సర్దార్ స్వర్ణసింగ్ ఇంకా ఇలా అన్నారు "ఈ విషయమై ఇండియా వైఖరి విస్పష్టము. ముస్లిం అన్న కారణంగా ఏ ఒక్క భారత పౌరుని దేశం నుంచి వెళ్ళగొట్టలేదు. మేము మతరహిత విధానాన్ని అనుసరిస్తున్నప్పుడు దాదాపు అయిదుకోట్ల ముస్లింలు భారత పౌరులుగా వున్నప్పుడు మత ప్రాతిపదికపై భారత పౌరుని అయినా మేము ఎలా వెడలగొట్టగలము? మేము ఇంతగా చెబుతున్నా భారత పౌరులను ఇండియా నుంచి గెంటి వేయగలమన్న అనుమానానికి తావివ్వడం దురదృష్టకరం.

"అయితే, అక్రమంగా ఇండియాలో ఎవ్వరైనా ప్రవేశిస్తే చట్టం ప్రకారం ఇండియా తగు చర్యను తీసికొనవలసి వుంటుంది. ఈ విషయంలో ఏవైనా అభిప్రాయభేదాలు వుంటే చర్చలు జరపవచ్చు. ఏ వ్యక్తికి హానికలుగకుండాచూసే నిమిత్తం మంత్రుల స్థాయిలో చర్చించడానికి అంగీకరించడం సంతోషదాయకం.

"ఈవిషయంలో అనుసరించవలసిన విధానాన్ని గురించి రెండు ప్రభుత్వాలు కొద్ది రోజులలో ఒక ప్రకటన చేస్తాయి.

"ఈ విషయమై చర్చలకు తమ ప్రతినిధి వర్గాలను ఏర్పాటు చేసుకొనవలసిన బాధ్యత రెండు ప్రభుత్వాలపై వుంది. అయితే కాశ్మీర్ సమస్యపై చర్చలకు ఈ ప్రతినిధి వర్గాలు ఏవిధంగాను అటంకం కారాదు.

"ఈ సమావేశంలో సరిహద్దు వివాదాలను గురించి అక్రమ ప్రవేశాలను గురించి చర్చించడం జరుగుతుంది."

కలకత్తా సమావేశంలో కొత్త ఆలోచనలను కాకపోయినా కొత్త దృక్పథాన్ని ప్రవేశపెట్టామని శ్రీ టుట్టో గతరాత్రి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ సమస్యలను ఈ దృష్టిలో పరిశీలించడం తన పద్ధతి కాదని సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

కరాచీ, కలకత్తా సమావేశాలమధ్య జరిగిన సంఘటనలు కలకత్తా చర్చలలో ప్రతిబింబించినవని ఆయన అన్నారు.

ఒక సమస్య సాంకేతిక అంశాలపై పట్టుబట్టడంకంటె దాన్ని పరిష్కరించుకొనవలసిన్న లక్ష్యంతో చర్చలు జరపడం మంచిది అని ఆయన అన్నారు.

సర్దార్ స్వర్ణసింగ్ నేటిరాత్రి ఢిల్లీ వెళ్తారు.

20 వ తేదీన రాజ్యసభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 15—రాజ్యసభ మార్చి 20 వ తేదీన వాయిదా పడుతుంది.

అదిలో అనుకున్న కార్యక్రమం ప్రకారం 19వ తేదీనే సభ వాయిదా పడవలసివున్నది కాని లోకసభ నుంచి రాగల రెండు, మూడు ప్రభుత్వపు బిల్లులను చర్చించడానికి వీలుగా ఒకరోజు సమావేశాన్ని పొడిగించారు.

ఇండో-పాకిస్తాన్ చర్చల సరళి

గాల్‌బ్రేత్ ఆశాభావం

కలకత్తా, మార్చి 15— ఇండో-పాకిస్తాన్ చర్చల సరళి ఆశాజనకంగా వున్నదని ఇండియాలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ జె. కె. గాల్‌బ్రేత్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య నాలుగవ పట్టం చర్చలు నిన్న రాత్రి ఇక్కడ సమాప్తమైనాయి.

ఈ చర్చల సరళి ఆశాజనకంగా వున్నదా అని ప్రశ్నించగా, "అవును. నిశ్చయంగా వున్నది" ప్రొఫెసర్ గాల్‌బ్రేత్ జవాబు చెప్పారు.

అంతకు ముందు శ్రీ గాల్‌బ్రేత్ మాట్లాడుతూ, కాశ్మీర్‌పై చర్చలలో అమెరికా పాత్ర ఆధారమేమి, సహాయ పూర్వకం అని ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలే ప్రధాన పాత్రను నిర్వహించవలసి వున్నదని అయన తెలిపాడు.

మరొక ప్రశ్నకు అమెరికా రాయబారి సమాధానమిస్తూ, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మరింత అవగాహనను తమ ప్రభుత్వము కోరతుండగా ఆ రెండింటి మధ్య, ముఖ్యంగా నాన్-కమ్యూనిస్టు దేశాలమధ్య విభేదాలను వృద్ధిచేయడానికి చైనీస్ కమ్యూనిస్టులు యత్నిస్తున్నారని తెలిపాడు.

మొత్తం ఉపఖండానికే ముప్పుతాటిల్లినట్టు తాము భావిస్తున్నామనికావున తీప్రాంతములో మరింత పరస్పర అవగాహన, సమైక్యం నెలకొనాలని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

నదీజలాల వివాదం:

ఆంధ్రవాదాన్ని కేంద్రం తిరస్కరించనున్నదా?

1951 ఒప్పందాన్ని తిరగదోడాలన్న నిర్ణయానికి ఢిల్లీ వచ్చినట్టు వార్త

కృష్ణా, గోదావరి నదులకు ఒకే బోర్డును ఏర్పాటు చేయడానికి కూడా సిద్ధంగా వున్నదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) న్యూఢిల్లీ, మార్చి 15—

నదీజలాల వివాదంపై అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని సూచించడానికి కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు జెండిన ఇద్దరేసి పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం అవార్డుకంటె ఈ పరిష్కారం ఉత్తమమయినదని, ఆదరణ సాధ్యమయినదని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ కమిటీకి తగుసలహాలను, సాంకేతిక వివరాలను అందజేయడానికి నిపుణులను, ఇంటనీర్లను కూడ నియమించినట్లు తెలుస్తున్నది.

ఈకమిటి అనేక పర్యాయాలు సమావేశమయినదని, సంప్రతింపులు సంతృప్తికరముగా వున్నాయని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై యిక్కడ అనేక వదంతులు వ్యాపించాయి.

కేంద్ర అవార్డులో కృష్ణా - గోదావరి నదులకు రివర్ బోర్డు ఏర్పాటు చేయ ప్రతిపాదన వున్నట్టు తెలుస్తున్నది.

ఈ బోర్డు, ఈ నదీలోయల అభివృద్ధికి బృహత్తర పథకాన్ని రూపొందిస్తుందని తెలుస్తున్నది.

ఈ నదీలోయల సమగ్రాభివృద్ధిని కేంద్రం లక్ష్యిస్తున్నదని, అన్ని ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తున్నదని, ఈ సూత్రాల ప్రాతిపదికపై కేంద్రం నిర్ణయాలు వున్నాయని తెలుస్తున్నది.

అయితే ఆయా రాష్ట్రాల అవసరాలను కేంద్రం పరిగణనలోకి తీసుకొంటుందని తెలుస్తున్నది.

1951 నదీజలాల ఒప్పందాన్ని 20 సంవత్సరాల పిదప మాత్రమే పునఃపరిశీలించాలని ఆంధ్ర ప్రదేశ్ చేస్తున్న వాదనను కేంద్రం అంగీకరించలేదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రెండు విషయాలను ముఖ్యంగా దృష్టిలో వుంచుకొన్నదని తెలుస్తున్నది.

రాష్ట్రాల పునర్విభజన జరగడం ఒక కారణంగాను, 1951 ఒప్పందానికి మూలమైన సాంకేతిక వివరాలు అసమగ్రమైన వని రెండవ కారణంగాను కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ వాదాన్ని అంగీకరించలేదని తెలుస్తున్నది.

కాగా ఈ పై పరిస్థితుల దృష్ట్యా 1951 ఒప్పందాన్ని తిరగదోడాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

అయితే ఆయా రాష్ట్రాల అవసరాలను కేంద్రం పరిగణనలోకి తీసుకొంటుందని తెలుస్తున్నది.

1951 నదీజలాల ఒప్పందాన్ని 20 సంవత్సరాల పిదప మాత్రమే పునఃపరిశీలించాలని ఆంధ్ర ప్రదేశ్ చేస్తున్న వాదనను కేంద్రం అంగీకరించలేదని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రెండు విషయాలను ముఖ్యంగా దృష్టిలో వుంచుకొన్నదని తెలుస్తున్నది.

రాష్ట్రాల పునర్విభజన జరగడం ఒక కారణంగాను, 1951 ఒప్పందానికి మూలమైన సాంకేతిక వివరాలు అసమగ్రమైన వని రెండవ కారణంగాను కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ వాదాన్ని అంగీకరించలేదని తెలుస్తున్నది.

కాగా ఈ పై పరిస్థితుల దృష్ట్యా 1951 ఒప్పందాన్ని తిరగదోడాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకటించడంలో మరికొంత జాప్యం జరగవచ్చునని, మరో 15 రోజులలో ఆ నిర్ణయం ప్రకటిస్తారని ఇక్కడ భావిస్తున్నారు.

1963 మార్చి 16 శనివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ షష్ఠి
షష్ఠి : తె॥ 3-6
అనూరాధ: పూర్తి
వర్జ్యం: ఉ॥ 9-41 నుంచి 11-28 వరకు

1963 మార్చి 17 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
ఫాల్గుణ బహుళ సప్తమి
సప్తమి : తె॥ 4.55
అనూరాధ : ఉ॥ 7-56
వర్జ్యం: సా॥ 2.3 నుంచి 3-48 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బంగారం కంట్రోల్

బంగారం నిబంధనలపై వినవచ్చే విమర్శలలో ఎక్కువ భాగం అతిశయోక్తులతో, ప్రభుత్వ వ్యతిరేక భావంతో, "సెంటిమెంటల్" కారణాలతో కూడినవిగా కనిపిస్తాయి.

కొన్నివేల యేళ్ళుగా బంగారంపై ప్రజలలోవున్న మోజును ఒక్కసారిగా, ప్రభుత్వ శాసనం ద్వారా తొలగించడం సాధ్యం కాదు. అది ఒక నాటితో, ఒక యేటితో జరిగే పనికాదు. అన్ని సంఘ సంస్కరణల వలెనే కొన్ని దశాబ్దాలలో నెమ్మదిగా జరగవలసిన పని. సహగమన నిషేధం, బాల్యవివాహ నిషేధం, అస్పృశ్యతానివ్రూలన మొదలైన సంస్కరణాత్మక శాసనాలెప్పుడూ నెమ్మదిగానే పని చేస్తాయి. అంతమాత్రాన ప్రభుత్వ శాసనమే పనికి రాదని వాదించడంలో అర్థం లేదు. సాంఘిక దురాచారాల పట్ల ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి, చైతన్యం కలిగించడానికి ఇటువంటి శాసనాల అవశ్యకత వుంది.

ఇతర దేశాలలోకంటె మన దేశంలో బంగారంధర దాదాపు రెట్టింపు పెరిగిపోయిన పరిస్థితిలో ప్రభుత్వం కంట్రోలు నిబంధనలు జారీ చేసింది. సంపాదించిన ధనాన్ని బంగారంగా, బంగారాన్ని నగలుగా, వస్తువులుగా మార్చి నిల్వవుంచుకొనడం అనువాయితీ అయిపోయింది. మనదేశంలో రెండు వేల కోట్ల రూపాయల విలువైన బంగారం ఈ విధంగా నిరుపయోగంగా మూలుగుతున్నదని అంచనా. బంగారంపై గల ఈ వ్యామోహం కారణంగానే దొంగతనంగా బంగారం దిగుమతి అవుతూ ఏటా నలభై, ఏభై కోట్ల విదేశీ మారకపు ద్రవ్యం మనకు నష్టమవుతున్నది. విదేశీ ద్రవ్యం మనకు అత్యవసరంగా వున్న స్థితిలో ఇంత నష్టాన్ని మనం భరించగలమా? బంగారాన్ని విని మయంచేసి పారిశ్రామికాభివృద్ధిని సాధించవలసిన స్థితిలో ఇంత బంగారాన్ని నిరుపయోగంగా నిల్వవుంచడం దేశద్రోహకరం కాదా? దొంగ రవాణాను అరికట్టడానికి, బంగారంపై మోజును, బంగారంలో నిల్వచేసే అలవాటును పోగొట్టడానికి ప్రభుత్వం కొన్ని కట్టుదిట్టాలు చేయవలసి వచ్చింది. ఈ కట్టుదిట్టాలు సమగ్రంగా, సమర్థంగా లేవని విమర్శించడానికి బదులు అసలే పనికి రావనడం సబబా?

దేశంలో ఎక్కువ బంగారం ఆభరణాల రూపంలోనే వున్నది. వాటి జోలికి పోకపోవడంలో, ఆభరణాలుగా లేని బంగారాన్ని మాత్రమే వెల్లడించాలనడంలో ప్రభుత్వం అత్యుదారంగా ప్రవర్తించ లేదా?

బంగారం రూపంలో ధనాన్ని దాచుకునే సదుపాయాన్ని ప్రభుత్వం పోగొట్టిందని ఒక విమర్శవున్నది. ఆర్థికాభివృద్ధిని సాధించడానికి సమస్త కృషి చేస్తున్న దేశంలో ఇటువంటి మనస్తత్వం వుండడం వాంఛనీయం కాదు. ధనాన్ని దాచుకొనడానికి, పొదుపు చేయడానికి సౌకర్యాలు ఎక్కువ అవుతున్న ఆధునిక కాలంలో రావలసిన విమర్శ కాదిది. అదే విధంగా, బంగారం ధర తగ్గడంవల్ల ఎక్కువ ధర పెట్టి కొన్నవారికి నష్టం కలుగుతుందన్న విమర్శ కూడా సంస్కరణలను, దేశాభివృద్ధిని కాంక్షించే వారు చేయదగినది కాదు.

బంగారం నిబంధనల వల్ల నిజమైన నష్టం ఎవరికైనా కలిగివుంటే అది స్వర్ణకారులకే. ఈ వృత్తిలో దాదాపు అయిదు లక్షల మంది కార్మికులున్నారు. శ్రీ మురార్జీ దేశాయ్ మొన్న రాజ్యసభలో చెప్పినట్టు కొత్త నిబంధనల మూలంగా స్వర్ణకారుల వృత్తి పూర్తిగా అంతరించే ప్రమాదం లేకపోవచ్చు. కాని 14 క్యారెట్ల వన్నె కన్నుమించిన బంగారాన్ని ఆభరణాలకు ఉపయోగించరాదనే నిషేధం ఈ వృత్తికి విధిగా కొంత నష్టం కలిగించి తీరుతుంది. అందుచేత ఒక్కసారిగా అనేకులు నిరుద్యోగులు కాకతప్పదు. వీరికి ప్రత్యామ్నాయపు వృత్తులనో, ఉద్యోగాలనో చూపవలసిన బాధ్యత మన ప్రభుత్వాలపైనే వున్నది.

"శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే మంజూరు చేయాలి"

కేంద్ర మంత్రికి 40 మంది ఆంధ్ర పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 15—ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 40 మంది పార్లమెంటు సభ్యులు శ్రీశైలం ప్రాజెక్టును వెంటనే సాధించే నిమిత్తం కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం వద్దకు రాయబారం వెళ్ళారు.

ఈ ప్రాజెక్టును తనుక ఆమోదించినట్టయితే ప్రస్తుత పరిస్థితికి భంగం కలుగగలదని మైసూరు, మహారాష్ట్రాలలో ఆపోహలు చెలరేగి నందువల్ల వాస్తవాన్ని కేంద్ర మంత్రికి తెలియ జేసే ఉద్దేశంతో ఈ రాయబారం జరిగింది.

రాష్ట్ర కమిటీ కన్వీనర్ శ్రీ వి. వెంకట సుబ్బయ్య విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్ర పార్లమెంటు సభ్యులు ప్రధాని నెహ్రూనుకూడా కలుసుకొనగలరని చెప్పారు.

ఈ ప్రాజెక్టును నాలుగు సంవత్సరాల క్రితమే క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినదని. ప్లానింగ్ కమిషన్ దానిని తృతీయ ప్రణాళికలో చేర్చినదని ప్రతినిధివర్గంవారు శ్రీ ఇబ్రహీంకు తెలియ జేశారు.

మూడు లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి మాత్రమే ఈ ప్రాజెక్టు ఉద్దేశించ బడిందని వారు వివరించారు.

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి రూపొందించిన ఈ ప్రాజెక్టువల్లరాయలసీమలో పంపు పెట్టల్వారా సాగు జేసికొనడానికి లఘు పరిశ్రమల స్థాపనకు విశేషావకాశం కలుగగలదని వారు తెలియజేశారు.

సగటు విద్యుచ్ఛక్తి వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ఇండియాలోని మిగిలిన రాష్ట్రాలకంటే ఎంత వెనుకబడి వున్నదో వారు అంకెల ద్వారా నిరూపించారు.

ఆంధ్రలో సగటున ఒక్కొక్కరు 15 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని మాత్రమే వినియోగించుకొంటున్నారని, మద్రాసు, మహారాష్ట్రాలలో సగటున తలసరి వాడకం 70 కిలోవాట్లకంటె ఎక్కువేనని వారు వివరించారు.

సాంకేతికంగా చూసినట్టయితే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాకముందే 50 మైళ్ళ ఎగువనవున్న శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి కాగానే అక్కడి సాధన సంపత్తి, అంగబలంతోనే దీనిని కూడా పూర్తి చేయవచ్చునని వారు సూచించారు.

500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

తృతీయ ప్రణాళికాంతానికి సాధించడానికి కృషిచేస్తున్నట్టు శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

ఇందునిమిత్తం ప్రణాళికలో నిధుల కేటాయింపును హెచ్చించినట్టు అసెంబ్లీలో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి అయిదు వందల మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పించినదని, అందువల్లనే తృతీయ ప్రణాళికలో కేటాయించిన మొత్తాన్ని 68 కోట్ల రూపాయలనుంచి 92 కోట్ల రూపాయలకు హెచ్చించినదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నిన్న అసెంబ్లీలో చెప్పారు.

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖవద్దులపై జరిగిన చర్చకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, ఫ్యూజు ఏర్పాటుకు రాష్ట్రమంతటా ఒకేరేటును (50 నయాపైసలను) వసూలు చేస్తారని, వ్యవసాయ వినియోగానికి సంబంధించిన దరఖాస్తులకు వసూలు చేసే డబ్బును అయిదు రూపాయలనుంచి ఒక రూపాయికి తగ్గించారని అన్నారు.

ప్రతి పంచాయతీలో 20 వీధి దీపాలు మాత్రమే వున్నట్టయితే వాటి సంఖ్యను తగ్గించబోరని, పంచాయతీలు వీధి దీపాలకు 50 నయాపైసల అద్దెను చెల్లించాలని నిర్ణయించ బడినదని ఆయన వివరించారు.

గ్రామీణ విద్యుదీకరణను గురించి ఆయన ప్రస్తావిస్తూ, ప్రస్తుతం ప్రతిపాదించిన పథకం గాక, ప్రజలు బుణాలను యిచ్చినట్టయితే కొత్త పథకాలను కూడా ప్రభుత్వం చేబట్ట గలదని ఆయన చెప్పారు

విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు థర్మల్ స్టేషన్‌లలోని కొన్ని జెనరేటర్లు పనిచేయకపోవడంవల్ల కొంత మందిని ఉద్యోగంనుంచి తీసివేయవలసిన పరిస్థితి ఏర్పడినదని, తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక బాధితులను రూపొందించి కొత్తగా ఉద్యోగంలోనికి తీసికొన్నవారిని ముందు పనినుంచి తీసివేయాలని ఉత్తరువు చేశామని ఆయన తెలియజేశారు.

తుగ్లక్ విధానాన్ని పోలిన గుల్షాతీ నివేదిక

అంతకుముందు శ్రీ సుబ్బారెడ్డి నీటిపారుదల పథకాలను గురించి, నదిజలాలసమస్య గురించి మాట్లాడుతూ, కేంద్ర జల, విద్యుత్ సంస్థలో పంజాబీల ప్రాబల్యం ఎక్కువగా వున్నదని అందువలనే మనకు న్యాయం చేకూరడంలేదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కూడా ఆ సంస్థలో కొంతమంది ఇంజనీర్లను కలిగి వుండాలనీ తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

చిన్న తరగతి ప్రాజెక్టులలో నీరు ఇంకిపోతున్నదని గుల్షాతి కమిషన్ తన నివేదికలో పేర్కొనదని వెల్లడిస్తూ, ఇది "తుగ్లక్ విధానాన్ని"పోలివున్నదని అన్నారు

నందిగామ తాలూకా రైతుల సమస్య

నందిగామ తాలూకా రైతుల విజ్ఞప్తిని గురించి ఆయన మాట్లాడుతూ, రైతులు మూడు కోట్ల రూపాయలను సేకరించినట్టయితే, ప్రభుత్వం తప్పకుండా నాలుగు కోట్ల రూపాయలను సమకూర్చ గలదని చెప్పారు.

ఈ మొత్తం నందిగామ తాలూకా భూముల సాగుకు నాగార్జునసాగర్ ఎడమ కాలవనుంచి వంట కాలువలను త్రవ్వడానికి వినియోగించడానికై ఉద్దేశించ బడినదని ఆయన వివరించారు. ఈ పథకాన్ని డాక్టర్ కె. ఎల్. రావు సూచించారని కూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టు పెక్కు సమస్యలతో కూడుకొని వున్నదని గత సెప్టెంబర్‌లో ఒరిస్సాతో ఒప్పందం జరిగిన తర్వాత ప్రాజెక్టుకు ఒరిస్సా అభ్యంతరం తెలిపినందువలనే ఈ పథకాన్ని ప్లానింగ్ కమిషన్ పరిశీలనకు పంపించామని ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పని తృతీయ ప్రణాళికలోనే ప్రారంభం కాగలదని తాను ఆశిస్తున్నానని ఈ విషయంలో ఇది వరకు ఆంధ్రప్రదేశ్‌తో సంబంధమున్న శ్రీ ఎ. ఆర్. వెంకటరామన్ సహాయపడగలరని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

గోదావరి బరాజ్

గోదావరి బరాజ్‌కు సంబంధించిన అంచనాలు రూపొందుతున్నవని. వీటిని నాలుగవ ప్రణాళికలో అమలు జరపగలమని ఆయన చెప్పారు.

మధ్యరకపు ప్రాజెక్టులను గురించి ఆయన ప్రస్తావిస్తూ, అమలు జరపడానికి వీలయిన స్కీములను చెక్కుచెదరని తృతీయ ప్రణాళిక చివరి సంవత్సరంలో చేపట్టగలమని అన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలోని ఏలేరు రిజర్వాయరికి కేంద్ర జల, విద్యుత్ సంస్థ అనుమతించినదని, రైతులనుంచి విజ్ఞాపనలు వచ్చినట్టయితే దానిని చేపట్టగలమని ఆయన చెప్పారు.

దుంకాడ ఆనకట్ట గత ఏడాది దెబ్బతిన దానికి కారణం భూకంపాలైన ఉన్నతాధికారులపై తగు చర్యను తీసుకొంటామని. వచ్చే ఏడాది నీటి సప్లయ్ పూర్తిగా జరగగలదని ఆయన అన్నారు.

ఉప్పుటేరు, కొల్లేరు డ్రైనేజి పథకాల విషయంలో ప్యాకేజీ పథకంక్రింద అమెరికా నుంచి కొన్ని డ్రెడ్జర్లను పొందగలమని ఆశిస్తున్నాయని ఆయన చెప్పారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలు

మైనర్ ఇరిగేషన్ పథకాలపై ఈ ఏడాది నాలుగు కోట్ల రూపాయలను ఖర్చుపెట్టగలమని. ఇందులో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు 80 లక్షల రూపాయలను కేటాయించామని ఆయన వెల్లడించారు.

తెలంగాణకు నీటి పారుదల పథకాన్ని విస్తరింపజేసే నిమిత్తం శాసనసభ వచ్చే సమావేశంలో ఒక బిల్లును ప్రవేశ పెట్టగలమని ఆయన తెలియ జేశారు.

గుల్షాతి నివేదికపై నిర్ణయం ప్రకటించబడిన తర్వాత రాజోలిబండ ప్రాజెక్టుపై మైసూరుతో ఒప్పందం కుదుర్చుకొనడం సాధ్యం కావచ్చునని ఆయన అన్నారు

దగ్గుబాటు కాలువ పథకానికి విరాళాలను యిస్తామన్న రైతులు తమ వాగ్దానాన్ని చెల్లించుకొన లేదని అందువల్ల ప్రజలు విరాళాలను యిచ్చే నిమిత్తం ఒక శాసనం చేయాలని సంకల్పించామని ఆయనచెప్పారు.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణానికి ఎనికొట్ల రూపాయిల ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన పథకాన్ని ప్లానింగ్ కమిషన్ పరిశీలనకు పంపించామని ఆయన అన్నారు.

పబ్లిక్‌వర్క్స్ శాఖ కార్యకలాపాలను ఆయన పూర్తిగా సమర్థిస్తూ, ఏవో కొన్ని లోపాలు ఉన్నప్పటికి ఈశాఖ సక్రమంగానే పనిచేస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగం ముగిసిన తర్వాత కోత తీర్మానాలలో రెండు మినహా మిగిలినవి నోటిమాటతో వీగిపోయినవి.

1951 ఒప్పందానికే కట్టుబడి వుండాలని కేంద్రాన్ని. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ ఎ. రామకుంద్రారెడ్డి ప్రతిపాదించిన కోత తీర్మానం 54 ఓట్ల తేడాతో వీగిపోయింది.

శ్రీశైలం, పోలంపాడు ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన మరొక తీర్మానంకూడా వీగిపోయింది

పట్టుదలను ఓటింగ్‌కు పెట్టేముందు శ్రీ వావిలాల పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను ప్రతిపాదిస్తూ, విద్యుచ్ఛక్తిసంస్థ అకౌంట్లను సభవారికి ముందుంచలేదని అన్నారు అకౌంట్లను సభవారికి సమర్పించకుండానే డిమాండ్లను ప్రతిపాదించ కూడదని ఆయన చెప్పారు.

దానికి స్పీకర్ సమాధానమిస్తూ, సంస్థ నివేదికను సమర్పించకపోవడం వల్ల మంత్రి డిమాండ్లను ప్రతిపాదించకుండా వుండవలసరంలేదని అన్నారు.

అసెంబ్లీలో ఛలోక్తులు

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: "నేను గోదావరి గట్టునే పుట్టాను గోదావరి జిల్లాను మరచిపోయాననుకోవద్దు" శ్రీ ఎ సర్వేశ్వరరావు: మంత్రి గారు అసెంబ్లీలో ఆఫ్రికానింహంలా మాట్లాడారు. మరి ఢిల్లీ వెడితే సాదు పుంగవులై పోతారేమో!"

ఉండి హత్యకేసు

పోలీసులచేమరి ఇద్దరు అనుమానితులు అరెస్టు

(ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, మార్చి 15— ఇక్కడకు 5 మైళ్ళ దూరంలో గల వుండి వాస్తవ్యులు శ్రీయుతులు ముదునూరి వెంకట్రాజు, వేగేశన సత్యనారాయణ రాజు గారల హత్య సందర్భంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. కృష్ణమూర్తి 13 వ తేదీన నడింపల్లి కృష్ణంరాజు, ముదునూరి మహంతాళిరాజు అను వారిని అరెస్టు చేశారు.

వారిని స్థానిక మేజిస్ట్రేట్ రిమాండ్ చేశారు. హత్యకు సంబంధించి కైదార్లు, సైకిళ్ళను పోలీసులు దర్యాప్తులో వశపరచుకొన్నట్టు తెలుస్తున్నది.

ఎకరాకు 50 బస్తాల వేరుశనగ పంట

బాపులపాడు రైతు కృషి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్‌జంక్షన్, మార్చి 15- ఇక్కడకు సమీపంలోగల బాపులపాడు జంక్షన్ పంచాయతీకి చెందిన శ్రీ ఎం. నాగభాస్కరరావు అనే రైతు ఒక ఎకరం వదినెట్లభూమిలో 50 బస్తాల వేరుశనగ పండించాడు. 50 బస్తాలకు 2311 కిలోగ్రాములు

స్థానిక పెద్దలు కొందరు పంట పొలానికి వెళ్ళి కాయను, భూమిని పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎం. సుబ్బారావు ఆ రైతును అభినందించారు.

శ్రీ భాస్కరరావు (రైతు) పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆ భూమికి తాను 250 రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు. రైతు అడుగుకు తగిన కృషి చేసిన పక్షంలో 50 బస్తాలు పండించడం తేలికని అన్నారు.

50 బస్తాల విలువ సుమారు 812 రూపాయలు.

మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో మార్చి 14 వ తేదీన హోం మంత్రి శ్రీ వై. జె. మోహిత్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రక్షణ నిబంధనల ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తులను వారి వారి ఇళ్ళకో, వృత్తి కేంద్రాలకో దగ్గరగావున్న జైళ్ళలో వుంచాలన్న అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించిందని చెప్పారు.

అదనపు భూమి శిస్తు చట్టం

సవాలు చేస్తూ హైకోర్టులో రిట్ దాఖలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15— 1962 అదనపు భూమిశిస్తు రాజ్యాంగం రీత్యా ఎంతవరకు చెల్లుబాటవుతుందనే విషయంపై సవాలు చేస్తూ సోరంపేట శ్రీ కాకుళం తాలూకాలోని రైతులు శ్రీయుతులు చిన్నలింగీనారాయణ, పిక్కల సూర్యనారాయణమూర్తి, గజేంద్ర మహంతి గార్ల తరఫున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డి నిన్న స్వీకరించారు.

అదనపు భూమి శిస్తు వసూలును నిలుపు జేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తుపై న్యాయమూర్తి ప్రభుత్వానికి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు నోటీసులను జారీ చేశారు.

1963 అదనపు భూమి శిస్తు చట్టం అనాదిగా వస్తున్న సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వున్నదని అంతేకాకుండా రెవెన్యూ అధికారులకు తోర్పడేదిగా వుందని పిటిషన్‌దార్లు పేర్కొన్నారు. వారి తరఫున శ్రీ పి. ఏ. చౌదరి వాదిస్తున్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మార్చి 15— విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 100 ఫారెన్ హైట్ డిగ్రీలు ఉన్నది.

ఏజెన్సీప్రాంతాలలో అటవీ సహకార సంఘాలు

వెనుకబడిన తరగతుల సంక్షేమం పద్దును అసెంబ్లీలో ప్రవేశపెడుతూ మంత్రి ప్రకటన

1963-64 లో కాఫీతోటల పెంపకానికి 3 లక్షల కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

ఏజెన్సీ ప్రాంతాలలో అటవీ సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నేడు శాసనసభలో తెలియజేశారు.

ఈ సహకార సంఘాలను బొంబాయి రాష్ట్రంలో అమలుజరిపిన పద్ధతిలో మన రాష్ట్రంలో కూడా అమలుజరుపుతారని ఆయన తెలిపారు.

ఈ పథకాన్ని 1963-64 సంవత్సరంలోనే ప్రారంభిస్తారు, ఇందుకు 3.62లక్షల రూపాయలు వ్యయమవుతుందని. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు రూపొందించేందుకు ప్రత్యేక అధికారినొకడ త్వరలో నియమిస్తారని మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు తెలిపారు.

షెడ్యూల్ కులాలు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ పద్దు క్రింద 1963-64 లో 3,33,96,700 రూపాయిలకు డిమాండును ప్రవేశపెడుతూ మంత్రి పై విధంగా తెలియజేశారు.

తెలంగాణా ప్రాంతంలో గిరిజనుల ప్రధాన సమస్య రహదారులని. ఇందుకు 1962 - 63 సంవత్సరంలో 9.59 లక్షల రూపాయల కేటాయించారని. ఈ మొత్తాన్ని ద్వితీయ ప్రణాళిక కాలంలో చేపట్టిన రోడ్లను పూర్తిచేయడానికి, ప్రస్తుతం వున్న రహదారులను మరమత్తు చేయడానికి వినియోగించారని మంత్రి తెలిపారు. తెలంగాణా ప్రాంతంలో కొత్త రహదారుల నిర్వహణకు కూడా ఈ మొత్తాన్ని వినియోగిస్తారని ఆయన తెలియజేశారు.

1963-64 లో 3.88 లక్షలరూపాయలు ఇందుకు కేటాయించారని ఆయన తెలియజేస్తూ, అత్యయిత పరిస్థితి దృష్ట్యా తక్కువ మొత్తాన్ని మాత్రమే కేటాయించడం జరిగిందని అన్నారు.

కాఫీ తోటల పెంపకం

1962-63 లో నాలుగు లక్షల రూపాయలు వ్యయపరిచారని తూర్పు గోదావరి ఏజెన్సీప్రాంతంలో 300 ఎకరాలలో కాఫీ తోటలను పెంచడం జరిగినదని ఆయన వివరించారు.

1963-64 లో కాఫీ తోటల పెంపకానికి మూడు లక్షల రూపాయలు కేటాయించామని ఆయన తెలియజేశారు.

ప్రణాళిక పథకాలతో పాటు 1962-63 సంవత్సరం బడ్జెట్‌లో 49.91 లక్షల రూపాయలు వ్యయంతో గిరిజన ప్రాంతంలో పథకాలు చేపట్టామని. ఇందుకు 1963-64 లో 53.22 లక్షల రూపాయల కేటాయింపామని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల పర్యాయపు సంఘం, దేబర్ కమిషన్ సిఫారసుల విషయమై వివిధ శాఖల అధిపతులతో సంప్రదించామని, ఇంకా కొన్ని శాఖల అధిపతుల నుంచి నివేదికలు అందలేదని. ఈ నివేదికలు అందిన వెంటనే, ప్రభుత్వం సంఘాల సిఫారసులను పరిశీలించగలదని మంత్రి తెలిపారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యకలాపాలు

అసెంబ్లీలో పలువురు సభ్యుల విమర్శ

హైదరాబాద్, మార్చి 15 — పబ్లిక్ వర్క్స్ శాఖ పద్దులపై నిన్న అసెంబ్లీలో చర్చ జరిగి నప్పుడు ఆ శాఖ కార్య కలాపాలను సభ్యులు కఠినంగా విమర్శించారు.

మంత్రుల నివాస గృహాలు, రాష్ట్రపతి నిలయం, రాజభవన్‌లపైన ప్రభుత్వం దుబారా ఖర్చును చేస్తున్నదని, కాగా పాఠశాల భవనాలు, రోడ్లు నిర్మాణంపై వ్యయాన్ని తగ్గించివేస్తున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

హౌసెస్, భవన నిర్మాణ శాఖల విలీనానికి ప్రభుత్వం తగు చర్యలను తీసుకొనాలని, పంచాయతీలకు, సమితుల స్వాధీనం చేసిన రోడ్ల నిర్వహణకు నిధులను బదలాయించవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్తులకు బదలాయించిన ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేయాలని, రోడ్ల నిర్వహణ పట్ల ఎక్కువ శ్రద్ధను తీసుకొనాలని ఆయన అన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక రైల్వేమండలాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు ప్రసంగిస్తూ, రాష్ట్రానికి ప్రత్యేక రైల్వేమండలం అవసరమని చెప్పారు. రాష్ట్రంలోని చిన్న రేవుల అభివృద్ధికి ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలపట్ల, భవనాలపట్ల ఎక్కువ శ్రద్ధను తీసికొనాలని శ్రీ ఇ బసప్ప కోరారు.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలోని మునిసిపల్ రోడ్ల విషయంలో ఒకే విధానాన్ని అవలంబించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రహదారులను ప్రభుత్వం అశ్రద్ధ చేస్తున్నదని శ్రీ ఎం. రామగోపాలరెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ వాటర్ వర్క్స్‌ను మునిసిపల్ కార్పొరేషన్‌కు స్వాధీనం చేయాలని శ్రీ బి. రామదేవ్ కోరారు.

వరంగల్‌లో రైల్వే వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని శ్రీ నాగభూషణరావు విజ్ఞప్తి చేశారు.

మూసీ నదిపై అదనంగా రెండు వంతెనల నిర్మించాలని సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ సూచించారు.

శ్రీ దర్శనిక్ చర్చను ముగిస్తూ రోడ్ల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైనదని చెప్పారు.

దినవాక్యం

రజక వృత్తికి కేంద్రసహకార సంఘం

రజక వృత్తికి ఉపకరించే వాషింగ్‌సోడా, బ్లీచింగ్ పౌడర్, బులగు, నీలిమందు, టినోపాల్, బొగ్గులు, ఇస్త్రీ పెట్టెలూ, బట్టలు వగైరాలు చవుకగా సరఫరాచేసి, సహాయపడడానికి అన్ని రాష్ట్రాలలోను రజకులకు సహకార సంఘాలు యేర్పాటు జేయాలంటూ భారత ప్రభుత్వ సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖలో సహకార విభాగం గత సంవత్సరం అక్టోబర్ 4 వ తేదీన ఒక సర్క్యులర్ జారీచేసింది మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటుచేయబడిన ఒక్కొక్క సహకార సంఘానికి దాదాపు 24 వేల రూపాయలు అప్పుగాను, గ్రాంటుగాను ఆ ప్రభుత్వం ఇచ్చివున్నదని. ఆ విధానాన్నే అన్ని రాష్ట్రాలు అనుసరిస్తే బాగుంటుందని ఆ సర్క్యులర్‌లో కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ సర్క్యులర్ మన ప్రభుత్వానికి చేరి ఈ ఆలోచనకు పూనుకునే టప్పటికే ఆరు నెలలు దాటిపోయాయి ప్రభుత్వం అక్కడక్కడ ప్రాథమిక సంఘాలు ఏర్పాటు చేసినా, వీటికి సమస్యయం కుదరని పరిస్థితి ఏర్పడుతుంది. దీని ఫలితంగా అన్ని సంఘాలు సమర్థనీయంగా పనిచేయుటకు అవకాశం తక్కువగా వుంటుంది.

అందువల్లనే 1964 సంవత్సరంలో చేనేతకు సహకార సంఘాలు యేర్పాటు చేయాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించినప్పుడు మద్రాసు రాష్ట్రం ముందుకు వచ్చి ప్రాథమిక సహకార సంఘాలకన్నా ముందు కేంద్ర సంఘం యేర్పాటు చేసింది. కేంద్రం ఇచ్చిన గ్రాంటులను పొంది ప్రాథమిక సంఘాలను ఆ తరువాత నెలకొల్పింది. ఈ పద్ధతి విజయవంతమై నేడు కేంద్ర చేనేత సహకార సంఘం (విజయవాడ) అనుబంధంగా ఆంధ్రలో 650 ప్రాథమిక సంఘాలు పని చేస్తున్నవి.

కాబట్టి, ఈ విధానాన్నే రజక వృత్తికి సహకార సంఘాలు యేర్పాటు చేయులో అనుసరించడం మంచిది. ప్రభుత్వం ఇవ్వదలచుకున్న ఆర్థిక సదుపాయాన్ని కనీసం లక్ష రూపాయలకు తక్కువ లేకుండా సమకూర్చి ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒక కేంద్ర సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి ప్రాథమిక సంఘాలు ఏర్పాటు చేయు బాధ్యత ఈ కేంద్ర సంఘానికి వదిలి వేయవచ్చు.

ఈ విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి, సముచిత నిర్ణయం వెంటనే తీసుకొని రజకులకు సహాయ పడవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను

వేమవరపు వెంకటేశ్వర్లు,
ఆంధ్రప్రదేశ్ రజక జన సేవా సంఘం
అధ్యక్షులు.

* * *

భట్టిప్రోలులో కలరావ్యాధి

భట్టిప్రోలు గ్రామంలో ఈ నెల 10 వ తేదీనుంచి కలరా వ్యాధి చాలా ఉధృతంగా వున్నది. యింతవరకు చాలామందికి సోకినది కలరావ్యాధికి యిద్దరు పిల్లలు బలి అయ్యారు. కనుక పంచాయతీ ఆరోగ్య శాఖాధికారులు గ్రామంలో తగ

రైతులకు ఇతోధిక ఋణ సహాయం

ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేసే బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 15—

వ్యవసాయాభివృద్ధికి మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలను మంజూరుచేసే నిమిత్తం ఒక సంస్థను నెలకొల్పడానికి అవకాశమిచ్చే "ది అగ్రికల్చర్ రిఫైనాన్స్ కార్పొరేషన్ బిల్లు"ను రాజ్యసభ నిన్న ఆమోదించింది.

ఈ బిల్లును లోకసభ లోగడ ఆమోదించింది.

వ్యవసాయోత్పత్తికి భంగం కలిగే విధంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినేటట్టు వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొంటున్నదని బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ ఆర్థికశాఖ ఉప మంత్రి శ్రీ బి.ఆర్. భగత్ తెలియజేశారు.

వచ్చే సంవత్సరాల క్రితం వ్యవసాయదారులకు 20 కోట్ల రూపాయల ఋణం లభించేదని, వచ్చే మూడేళ్ళలో అది ఏడు సంవత్సరాల కోట్ల రూపాయలు కాగలదని ఆయన అన్నారు.

ఈ బిల్లుక్రింద తేయాకు, కాఫీ, పండ్ల ఉత్పత్తికి కూడా ఋణం లభించగలదని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సంస్థ పాలకవర్గంలో ఆధిక సంఖ్యాకులు ఉద్యోగులు వున్నారన్న విమర్శకు శ్రీ భగత్ సమాధానమిస్తూ దాని ప్రాథమిక దశలో ఇది అవసరమని. దానికి తగిన సిబ్బందిని రిజర్వ్ బ్యాంకు ఇవ్వవలసి వుంటుంది కాబట్టి దానికి ఇందులో ప్రాతినిధ్యం వుండాలని అన్నారు.

కాలక్రమేణ ఈ సంస్థలో వ్యవసాయంతో ప్రత్యక్ష సంబంధం వున్న అనధికారుల ప్రాతినిధ్యం పెరుగుతుందని కూడా ఆయన తెలియజేశారు.

"మరింత ఉదారంగా ఋణాలు ఇవ్వాలి"

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు నిన్న తిరిగిన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వ్యవసాయదారులకు మరింత ఉదారంగా స్వల్పకాలిక ఋణాలివ్వడానికి అవకాశం కల్పించాలని సూచించారు.

తేయాకు, కాఫీ తోటలకుకూడా ఈసంస్థ వ్యవసాయ ఋణసౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.

ఈ సంస్థవల్ల కలిగే లాభాలను గురించి పజలకు వివరించాలని శ్రీ ప్యారీలాల్ కుకీల్ (సోషలిస్టు) సూచించారు.

మధ్యదళారులను తొలగించవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు. సహకార సంఘాలలో భూమిలేని కౌలుదారులను కూడా చేర్చుకొనాలని ఆయన అన్నారు.

మిరియాలు, కొబ్బరి, జీడిపప్పు వంటివాటన్నిటికి పంటలకు దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేయాలని శ్రీ జోసఫ్ మాథన్ విజ్ఞప్తి చేశారు.

రైతు పంటకు తగిన ధరను హామీ ఇవ్వడం ద్వారా మాత్రమే ఆతని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం సాధ్యపడుతుందని శ్రీ బోర్డియా పేర్కొన్నారు.

బొగ్గు సరఫరా పరిస్థితి

మెరుగైనట్టు లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15—దేశంలో బొగ్గు సరఫరా పరిస్థితి మెరుగైనట్టు మొన్న లోకసభలో తెలుపబడింది.

గనులు, ఇంధనం శాఖ మంత్రి పార్థ డెంబరీ కార్యదర్శి శ్రీ డి. తిమ్మయ్య లోకసభలో మాట్లాడుతూ ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ముఖ్యమైన వాడకందారులకు తగినంత బొగ్గు సరఫరా చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసికొనబడుతున్నదన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలో రాగి, జింక్ నిల్వలు వున్నట్టు కనుగొనబడినదని మంత్రి శ్రీ మాలవీయ నిన్న లోకసభలో చెప్పారు.

వ్యవసాయాభివృద్ధికి మధ్యకాలపు, దీర్ఘకాలపు ఋణాలను మంజూరు చేయడానికి ఉద్దేశించిన కార్పొరేషన్‌ను నెలకొల్పడం కోసం ఏర్పాటు చేయదలచిన "అగ్రికల్చరల్ రీఫైనాన్సింగ్ కార్పొరేషన్ బిల్లు" పై రాజ్యసభనిన్న అసంపూర్తిగా చర్చజరిపింది.

దీనిని లోకసభ ఇదివరకే ఆమోదించింది.

రాజ్యసభలో కాంగ్రెస్ పక్షనేత శ్రీ ఎస్. చెన్నారెడ్డి మాట్లాడుతూ భూ సంస్కరణలను త్వరితంగా అనుబంధపరాలన్నారు.

పి. ఎస్. పి. పక్షనేత శ్రీ ఆర్. యస్. ఖండేకర్ ఈ బిల్లు పట్ల హర్షం వెలిబుచ్చుతూ దీనివల్ల రైతులకు వడ్డీ వ్యాపారస్తుల బెడద తగ్గుతుందన్నారు.

అయితే అపరిమితిని, ఆశ్రిత పక్షపాతాన్ని అరికట్టకపోతే ఈ కార్పొరేషన్ స్థాపన ధ్యేయం నెరవేరబోదని ఆయన హెచ్చరించారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సరియైన సమయంలో ఈ బిల్లు తీసుకురాబడుతున్నదన్నారు.

అత్యవసర పరిస్థితి కారణంగా కొంత అవరోధానికి గురియైన భూమి తనఖా బ్యాంకు కేంద్ర సహకార సంఘాలకు దీనివల్ల తోడ్పాటు లభించగలదని ఆయన అన్నారు.

భోపాల్ విద్యుత్ ఫ్యాక్టరీ వ్యవహారాలు

ప్రధానికి విజ్ఞప్తి

భోపాల్, మార్చి 15—భోపాల్ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ పనివారికి చెందిన రెండు యూనియన్‌ల ప్రతినిధులు మొన్న ప్రధాని నెహ్రూను కలుసుకుని ఈ ఫ్యాక్టరీ వ్యవహారాలపట్ల తమ అసంతృప్తిని తెలియచేశారు.

పారిశ్రామిక సంబంధాల విషయంలోను, ఉత్పత్తి విషయంలోను అనుకున్న స్థాయికి ఈ ఫ్యాక్టరీ చేరుకొనలేదని, ఇక్కడ పనివారి, యజమానుల సంబంధాల మధ్య ఎక్కువ అగాధం వున్నదని భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ పనివారి యూనియన్ ప్రతినిధులు ప్రధానికి వివరించారు.

పోతే ఈయూనియన్‌ను రాష్ట్రప్రభుత్వం గుర్తింపకడంవల్ల ఈ భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకిచెందిన సర్వెంట్సు ట్రేడ్ యూనియన్ శ్రీ నెహ్రూకు తన అసంతృప్తిని వెల్లడించింది.

కృష్ణా జిల్లా మోటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో దాయాల శిక్షణ పొందుతున్నవారు. శ్రీ ఘంటా కృష్ణమూర్తి, ఆరోగ్య కేంద్రాధికారి డాక్టర్ నాగేశ్వరరావు కూడా చిత్రంలో కలరు

అటెస్టేషన్ ఫీజు ఉపసంహరణ

రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి15— కోర్టు పత్రాలు దాఖలు చేయడానికి గెజిటెడ్ అధికారులచే దరఖాస్తు పత్రాలు అటెస్టేచేయించడానికి రూపాయి కోర్టురుసుం వెల్లించాలని 1961లో జారీచేసిన ఆదేశాలను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించింది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

ఈ సుంకం మినహాయింపు వలసిందిగా ప్రభుత్వానికి ప్రజల నుంచి అసంఖ్యాకంగా విజ్ఞప్తులందాయి. వాటిని జాగ్రత్తగా పరిశీలన జరిపిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నది.

నైవేలీ ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన

సమగ్ర నివేదికను తయారు చేయడానికి ప్రత్యేకసంఘాన్ని నియమించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15—

దక్షిణాదిలోని నైవేలి, సేలం ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన ఇనుము, ఉక్కు కర్మాగారానికి సంబంధించిన వివరాలతో నివేదికను తయారుచేసే నిమిత్తం భారత ప్రభుత్వం ప్రత్యేక సంఘాన్ని నియమించినట్టు కేంద్ర భారీ పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోకసభలో ప్రకటించారు.

ఇది ఇంజనీర్ల సంప్రతింపుల సంక్షుభిత వ్యవహరింపబడుతున్నది.

శ్రీ ఆర్. ఆర్. మోర్కా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ సంప్రతింపుల సంఘం తన నివేదికను ఇంతవరకు ప్రభుత్వానికి అందజేయలేదన్నారు.

దక్షిణాదిలో ఒక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలనికేంద్రప్రభుత్వంసూత్రప్రాయంగా నిర్ణయించినదా అన్న ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ ఫ్యాక్టరీ పొదుపు వ్యయంతో నిర్మించడానికి సాధ్యపడుతుందని భావించిన పక్షంలో నెలకొల్పడం జరుగుతుందని చెప్పారు.

ఇప్పటి అంచనాల ప్రకారం ఈ ఫ్యాక్టరీ సాలీనా 3 లక్షల నుంచి 5 లక్షల టన్నుల వరకు ఉత్పత్తి చేయగలదని భావించబడుతున్నదని. అయితే దీని నిర్మాణ వ్యయం ఎంతకాగలదో నిశ్చయించి అందిన తర్వాతనే తెలియగలదని అన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు శ్రీ సేఠీ సమాధానమిస్తూ, ప్రభుత్వ రంగంలోని మూడు ఉక్కు కర్మాగారాలలో బిలాయ్ ఫ్యాక్టరీయే ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నదని చెప్పారు.

దుర్గాపూరు ఫ్యాక్టరీ అంచనాల ప్రకారం నూటికినూరువంతుల వరకు ఉత్పత్తిచేస్తున్నదని కాగా రూర్కెలా ఫ్యాక్టరీ మాత్రం నూటికి 92 వంతులవరకు ఉత్పత్తిచేస్తున్నదని దీని ఉత్పత్తి శక్తి కొద్దికాలంలోనే నూటికి నూరువంతులకు చేరుకొనగలదని మంత్రి వివరించారు.

అమ్మకానికి పనికివచ్చే ఉక్కును తయారు చేయడంలో రూర్కెలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీలు ఈ సంవత్సరాంతానికి అనుకున్న లక్ష్యాన్ని చేరుకొన గలవని మంత్రి తెలిపారు.

రూర్కెలాలో లక్ష్యాన్ని పూర్తిగా సాధించ లేక పోవడానికి సాంకేతిక సమస్యలు సిబ్బంది తగినంతగా లేకపోవడం, వస్తువుల నాణ్యం తగ్గి పోవడం, విడిభాగాల కొరత, ప్యాక్టరీ ఆవరణలో రవాణా సౌకర్యాల కొరత, మొదలైనవి కారణమని వివరించారు. ఈ లోపాలను సవరించడానికి ఇప్పటికే తగు చర్యలు గైకొనడం జరిగిందని చెప్పారు.

దుక్క ఇనుము సరఫరా సౌలభ్యం

దేశంలో దుక్క ఇనుము సరఫరాను సులభతరం చేయడానికి ప్రభుత్వం తాత్కాలిక ఉపశమన చర్యలుగా దుక్క ఇనుమును దిగుమతి చేసింది. స్వల్పకాలిక పథకాలను మంజూరు చేసిందని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక సభలో శ్రీ గుల్‌షాన్ ప్రశ్నకు సమాధానంగా తెలియ జేశారు.

హైదరాబాద్‌లో గూండాల ముఠాచే స్త్రీ అపహరణ

ముగ్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15—24 సంవత్సరాల వయస్సుగల వివాహిత స్త్రీని మొన్న రాత్రి గోషా మహల్ ప్రాంతంలో ఒక ముఠా ఎత్తుకుపోయారు.

ఈమె పేరు రోషన్ బేగం. ఈమె టైలర్‌వద్దనుంచి తిరిగి వస్తున్నపుడు ఆమెను ఒక వ్యక్తి బలవంతంగా టాక్సీలోకి ఎక్కించాడు. అయితే ఇది చూస్తున్న ఒక కుర్రవాడు ఆ టాక్సీ నెంబరు వేశాడు. ఈ కుర్రవాని సమయోచిత చర్యతో ఆ ముఠాను పట్టుకొనడంలో పోలీసులకు ఎంతో తోడ్పడినది.

ఈ సంఘటన జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసులు అన్వేషణ పెద్ద యెత్తున సాగించారు. కేంద్ర నేర పరిశోధనశాఖ అత్యంత చాకచక్యంతో వ్యవహరించి ఆ ముఠాను పట్టుకొన్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. ఆమెను ముఠా చెరనుంచి విడిపించారు.

శ్రీ ఆర్. వి. సుబ్బారావు పర్యవేక్షణక్రింద కేంద్ర నేర పరిశోధనశాఖ ప్రశంసనీయమైన కృషి చేశారు.

శ్రీమతి ఇందిరా గాంధి బొంబాయి రాక

బొంబాయి, మార్చి 15 — కేంద్ర పౌర రక్షణ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఆమెకువివిధ సంస్థలు ఘనమైన స్వాగతం యిచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ ప్రత్యేక శిక్షణవిధి సంఘం అధ్యక్షురాలు జరుగు చిత్ర ప్రదర్శనానికి అధ్యక్షత వహిస్తారు.

"ఇండియా ఎన్నడూ హిందూ రాజ్యంగా మారబోదు"—ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

రాయపూర్, మార్చి 15—

ఇండియా ఎన్నడూ పూర్తిగా హిందువుల దేశంగా రూపొందబోదని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ స్పష్టంచేశారు.

నిన్నరాత్రి ఇక్కడ ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇండియాను "హిందూ రాష్ట్ర"గా మార్చాలని వాంఛిస్తున్నవారు పాకిస్తాన్‌ను "ఇస్లామిసాక్" రాజ్యంగా రూపొందించాలని కోరుతున్న పాకిస్తానీ నాయకులను అనుకరిస్తున్నారని శ్రీ నెహ్రూ విమర్శించారు.

అన్ని మతాలవారు సమాన హక్కులను కలిగివుండే దేశంగానే ఇండియా వుంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

గత వెయ్యి సంవత్సరాలనుంచి ఇండియాను పాలించినవారిలో ఎవ్వరూ "హిందూ రాష్ట్ర"ను రూపొందించాలని భావించలేదని ఆయన అన్నారు.

దేశం రైనా ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో, ప్రజలమధ్యసమైక్యభావం పెంపొందడం తనకు సంతోషకరంగా వున్నదని ఆయన అన్నారు.

సమస్యగా శత్రువులు ఎదుర్కొనడానికి తమ మధ్య విభేదాలను విస్మరించి ప్రజలు సమైక్యంగా నిలబడడం శుభసూచన అని ఆయన అన్నారు.

దురాక్రమణదారుని ఓడించే నిమిత్తం మాతృభూమిని మరింత పటిష్టం చేయడానికి ప్రజలు సమైక్యంగా వుండాలని ఆయన ఉద్బోధించారు.

సైనికకూటాలలో చేరాలని ఇండియా ఎన్నడూభావించలేదని దానికికారణం అందువల్ల దేశం ఇతరుల ప్రభావానికి లోనుకాగలదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

అలీన విధానంవల్ల ఇండియాకు లాభం చేకూరిందని ఆయన చెప్పారు. అట్టి విధానాన్ని అనుసరించడంవల్లనే సైనికకూటాలలో చేరకుండానే అమెరికా, ఇంగ్లండ్, మరికొన్ని దేశాలనుంచి సహాయం పొందుతున్నదని శ్రీ నెహ్రూ వివరించారు.

మరొక ఆసియాదేశం తనకంటె పురోగమించడం ఇష్టంలేక చైనా ఇండియాపై దాడి చేసిందని ఆయన చెప్పారు.

చైనా దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన నష్టాలను అధిగమించే నిమిత్తం రక్షణ వ్యవస్థను పటిష్టం చేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి గట్టి కృషి చేయాలని ప్రధాని నెహ్రూ కిలాయి ఉక్కుకార్మికుల సభలో ఉద్ఘాటించారు.

ప్రపంచ మార్కెట్‌లో పోటీని ఎదుర్కొనే నిమిత్తం చౌకగా, నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయాలని ఆయన ఉద్బోధించారు.

వ్యవసాయోత్పత్తిని పెంచవలసిన అవసరాన్ని గురించి ఆయన వక్కాణించారు.

ప్రధాని ఇంకా ఇలా అన్నారు:

"విదేశీ సహాయంతో మాత్రమే దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనలేము. రక్షణకే గాక ఆర్థికాభివృద్ధికి కూడా అవసరమైన వస్తువులను ఉత్పత్తి చేయడానికి సమైక్యంగా కృషి చేయాలి.

"స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఆర్థికాభివృద్ధికి కొన్ని పథకాలను చేపట్టాము. అట్టి పథకాలను ఇప్పుడు విడిచి పెట్టకుండా, మరికొన్ని పథకాలను కూడా చేపట్టాలి."

కొత్త పన్ను ప్రతిపాదనలను గురించి ప్రస్తావిస్తూ ప్రధాని ఇలా అన్నారు:

"ఈ పన్నులవల్ల ప్రజలకు కొంతనష్టం జరుగుతుంది. రక్షణ వ్యవస్థను పటిష్టం చేసుకొనే నిమిత్తం ఖర్చు గణనీయంగా పెరిగింది. ఈ భారాన్ని ప్రజలు తమ సొంత క్షేమానికేగాక దేశ భద్రతకు కూడా భరించవలసి వుంటుంది.

"శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందాలి"

ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని నెహ్రూ ఇలా అన్నారు:

"మానవాభ్యుదయానికి శాస్త్రీయ విజ్ఞానాన్ని సాధ్యమైనంతగా వినియోగించుకొనాలన్న దృష్ట్యా దేశంలో "శాస్త్రీయ వాతావరణం" ఏర్పడాలి.

"ఇట్టి వాతావరణాన్ని సృష్టించడానికి ఈ తరంవారు నాయకత్వం వహించాలి."

"శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలకు యువతరం వారు సిద్ధంగా వుండాలి. దేశాభ్యుదయానికి శాస్త్రీయ విజ్ఞానమే ప్రాతిపదిక. కాబట్టి ఇంజనీరింగ్ విద్యార్థులు తమకు కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి, అంతేకాదు శాస్త్రీయ విజ్ఞానాన్ని మారుమూల గ్రామాలకుకూడా విస్తరింపచేయడానికి ఇంజనీరింగ్ విద్యార్థులు కృషి చేయాలి.

"రెండు వందల సంవత్సరాల క్రితం యూరప్‌లో వచ్చిన పారిశ్రామిక విప్లవం ఆ దేశాలలో ఆర్థిక పరిస్థితి త్వరిత గతిని మారడానికి కోర్చడింది. ఫ్రాన్సు, రష్యా, చైనాలకు విప్లవాలు వచ్చినవి కాని, అవి ఆ దేశాల ప్రజల ఆర్థికాభివృద్ధికి దారితీయలేదు.

కాశ్మీర్ సమస్య:

కలకత్తా చర్చలలో కొంతవరకు అభివృద్ధి

అవరోధాలు తొలగకపోయినా అందుకు తగిన పరిస్థితి ఏర్పడినట్టు భుట్టో ప్రకటన

ఏప్రిల్ 21 నుంచి తిరిగి కరాచీలో సంప్రతింపులు కొనసాగనున్నట్టు అధికారరీత్యా వెల్లడి

కలకత్తా, మార్చి 15—

కాశ్మీర్, తదితర సమస్యలపై చర్చలు కొనసాగించే నిమిత్తం ఏప్రిల్ 21 వ తేదీన తిరిగి కరాచీలో సమావేశం కావాలని భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల నాయకులు నిర్ణయించినట్టు నే డిక్కడ విడుదల అయిన సంయుక్త ప్రకటనలో అధికారరీత్యా వెల్లడించబడింది.

నిన్న రాత్రి ముగిసిన నాలుగవ సారి చర్చలను గురించి ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఆ సంయుక్త ప్రకటనలో ఇలా వున్నది.

"కాశ్మీర్ తదితర సమస్యలపై కరాచీలో మూడవ సారి చర్చలు ముగిసిన తర్వాత మార్చి నెలలో ఈ చర్చలను కొనసాగించే నిమిత్తం కలకత్తా రావలసిందిగా పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు భుట్టోను ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ ఆహ్వానించారు.

"ఈ ఆహ్వానాన్ని భుట్టో అంగీకరించి తన ప్రతినిధివర్గ సభ్యులతో సహా మార్చి 12 వ తేదీన కలకత్తా వచ్చారు.

"ఇక్కడికి రాగానే భుట్టో పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజనాయుడును, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సేన్‌ను కలసుకున్నారు.

"ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధివర్గాలవారు 12 వ తేదీన లంచం ప్రాయంగా రాజభవన్‌లో సమావేశమయ్యారు.

"ఉభయ ప్రతినిధివర్గాల నాయకులు కొద్దినేపు ప్రసంగాలు చేసిన తర్వాత కాశ్మీర్ తదితర సమస్యలపై వారిద్దరు మాత్రమే తమ చర్చలను కొనసాగించాలని నిర్ణయించబడింది.

"మార్చి 12, 13, 14 తేదీలలో స్వర్ణసింగ్, భుట్టోలు చాలా సార్లు సమావేశమయ్యారు. కొన్ని సమావేశాలలో వారి వారి సలహాదారులు కూడా తోడ్పడ్డారు.

"కాశ్మీర్ తదితర సమస్యలపై ఏప్రిల్ 21 వ తేదీనుంచి చర్చలు కొనసాగించే నిమిత్తం కరాచీ రావలసిందన్న భుట్టో ఆహ్వానాన్ని స్వర్ణసింగ్ అమోదించారు."

భుట్టో ప్రకటన

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు భుట్టో నిన్న చర్చల అనంతరం పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ కాశ్మీర్ సమస్య విషయంలో అవరోధం తొలగక పోయినా అందుకు అనుకూలంగా వుండే వాతావరణంలో తాము చర్చలు సాగించామని. ఈ దృష్టితో చూస్తే కలకత్తా చర్చలలో కొంత అభివృద్ధి కనిపించిందని చెప్పవచ్చునని అన్నారు.

ఈ సారి జరగబోయే చర్చలు మరింత అనుకూల వాతావరణంలో కొనసాగగలవన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

చర్చలలో ఏదయినా అభివృద్ధి ఏర్పడిందా అన్న ప్రశ్నలకు భుట్టో ఖచ్చితమైన సమాధానమివ్వలేదు.

ఈ చర్చలలో చాలా భాగం పూర్తిగా కాశ్మీర్‌కు చెందిన సమస్యలకుగాక ఏదో విధంగా కాశ్మీర్‌తో సంబంధంగల విషయాలకు వినియోగించబడినదని ఆయన అన్నారు.

ఈ దృష్టితో చూస్తే కాశ్మీర్ సమస్యకు సంబంధించినంత వరకు ఈ సమావేశాలు ఏమంత ఫలితాన్ని యివ్వలేదన్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఏ పక్షమైనా కొత్త ప్రతిపాదనలు చేసిందా అన్న ప్రశ్నకు భుట్టో సమాధానమిస్తూ కొత్త ప్రతిపాదనలు కాకపోయినా కొత్త ఆలోచనలను సాగించినట్టు చెప్పగలన్నారు.

కొన్ని విషయాలపై సందేహాల నివృత్తికి ఈ కొత్త ఆలోచనలు తోడ్పడిన వన్నారు.

ఇండియా పాకిస్తాన్‌ల రెండింటిని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాశ్మీర్ అయినా ఇంకా యితర సమస్యలు కూడా వున్నవని వాటి పరిష్కారానికి కృషి జరగవలసి వున్నదని అన్నారు.

కలకత్తా చర్చల వల్ల ఈ సారి కరాచీలో జరుగబోయే చర్చలకు నాంది ఏర్పడిందన్న ప్రశ్నకు ఆయన జవాబు యిస్తూ అలా జరుగలేదని, ఆ నాందికోసమే తాము యత్నిస్తున్నామని అన్నారు.

తమ చర్చలు ఏమంతగా ఆశలు పెట్టుకొనడానికి తగినట్టు లేవని, అయితే ప్రతి దశలోను సమస్యా పరిష్కారానికి అవసరమైన దోహదం లభిస్తున్నదని అన్నారు.

ఈ ఇండో-పాక్ చర్చలు కేవలం ఉభయ దేశాలకు మిత్రులైన విదేశీయుల ప్రోత్సాహం వల్లనే జరుగుతున్నవా అన్న ప్రశ్నకు భుట్టో బదులు పలుకుతూ అలా భావించడం చాలా దురదృష్టకరమని. అదే నిజమైతే చర్చలు ఎప్పుడో ప్రారంభమై వుండేవని అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారం కావాలని ఈ మిత్రదేశాలు చాలాకాలంగా కోరుతున్న మాట నిజమేనని. అయితే కొంత అత్యవసర స్థితి వల్ల ఈ చర్చలకు ఉభయ దేశాలు యిప్పుడు దిగవలసి వచ్చినదని అన్నారు.

ఈ పరిస్థితుల ఎల్లనే కాశ్మీర్ సమస్యకు తిరిగి జీవం ఏర్పరిచిందన్నారు.

ఈ ఉపఖండం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా దీనికి పరిష్కారం అవసరమని భుట్టో తెలిపారు.

ఇండియా, పాకిస్తాన్‌లు ఈ చర్చలను నిరంతరాయంగా కొనసాగించగలవా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ తమ కొక కాలవ్యవధి అనేది వుందని, ఈ చర్చలను నిరంతరాయంగా కొనసాగించడం జరగదని అన్నారు.

తమ చర్చలలో చైనా పాకిస్తాన్ ఒప్పందాన్ని గురించి. ఆస్సాం నివాసితులను గురించి కూడా చర్చించినట్టు ఆయన తెలియజేశారు.

కూడా వున్నవి." అని చైనా విదేశాంగ మంత్రి సమాధాన మిచ్చారు.

ఈ ప్రతిపాదనలపట్ల చైనా తన వైఖరిని మార్చుకొనడంలేదని గత రాత్రి పీటిని ప్రచురించడం సూచిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలపై ఇంత నిర్మొహమాటమైన విమర్శ ఇక్కడ ఇంత వరకు రాలేదు.

అనేక అంశాలపై ఇండియాకు గతవారం రోజులుగా చైనా ఎక్కువ నిరసన లేఖలు పంపినట్టు విశ్వసనీయ వర్గాలవారు చెల్లడిస్తున్నారు. వీటిలో ఎక్కువ భాగాన్ని ఇంత వరకు ఇక్కడ ప్రచురించలేదు.

ఇండియా పదే పదే తమ భూభాగంలోకి చొచ్చుకొని వస్తున్నదని కవ్వింపు చర్యలు కొనసాగిస్తున్నదని నవచైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

ఇండియాలో దాంగ్‌కై-షేక్ మఠాధిపత్యగా ఏజంట్ల కార్య కలాపాలపై చైనా పంపిన నిరసనకు ఢిల్లీ పంపిన జవాబును పెకింగు ప్రభుత్వం నిన్న త్రోసిపుచ్చిందని నవచైనా వార్తా సంస్థ చేర్కొన్నది.

కొలంబో ప్రతిపాదనలు

పెకింగ్, ఢిల్లీలకు ఇచ్చిన వివరణలలో తారతమ్యం కలదట

—చైనా విదేశాంగ మంత్రి ప్రకటన

పెకింగ్, మార్చి 15—

భారత-చైనా సరిహద్దు వివాదంపై కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను గురించి పెకింగ్, న్యూఢిల్లీలకు ఇచ్చిన వివరణలలో తార తమ్యం వున్నదని చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీ చెప్పినట్టు నిన్న ఇక్కడ ప్రకటించారు.

స్వీడిష్ రేడియో విలేకరికి లోగడ ఇచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా పేర్కొన్నారట.

కొలంబో ప్రతిపాదనలపై చైనా తన అభిప్రాయాన్ని అధికారరీత్యా ప్రచురించడం ఇదే ప్రథమం.

సరిహద్దు వివాదం పరిష్కారానికి తోడ్పడే నిమిత్తం కొలంబో రాజ్యాలు గత డిసెంబర్‌లో చేసిన ప్రతిపాదనలను, వాటి వివరణలతో సహా మొత్తంగా ఇండియా ఆమోదించింది.

ఇండియా ప్రభుత్వానికి ఈ "వివరణలను" సింహళం ప్రధాని శ్రీమతి బండారనాయకే, మిగిలిన కొలంబో రాజ్యాల ప్రతినిధులు అందజేశారు.

కొలంబో ప్రతిపాదనలను మొత్తంగా చైనా ఆమోదించనంతవరకు సంభాషణలు ప్రారంభం కావని ఇండియా పేర్కొన్నది.

సంభాషణలను ప్రాతిపదికగా చైనా ఈ ప్రతిపాదనలను మాత్రప్రాయంగా ఆమోదించింది. అయితే ఈ ప్రతిపాదనలలో రెండు అంశాలపై చైనా, ఇండియా సంభాషణలలో చర్చించవలసి వున్నదని కూడా పెకింగ్ చెప్పింది.

ఈ ప్రతిపాదనను గురించి చర్చించడానికి, దానిని వివరించడానికి శ్రీమతి బండార నాయకే గత జనవరిలో పెకింగ్ వచ్చారు. ఇతర్వాత ఆమె ఢిల్లీకూడా వెళ్ళారు.

"ఈ రెండు వివరణలమధ్య పెద్ద తేడా వున్నది" అని మార్షల్ చెన్‌యీ చెప్పినట్టు ఇక్కడ పేర్కొన బడింది.

వివాదానికి ఆ వివరణలు కొలంబో ప్రతిపాదనలలో తప్పనిసరిగా చేర్చవలసిన భాగాలు కావని కూడా చెన్‌యీ అన్నారు.

ఇండియా, రష్యాల మధ్య సంప్రతింపులు ప్రారంభం కావడానికి ముందు కొలంబో ప్రతిపాదనలను మొత్తంగా చైనా ఆమోదించాలన్న ఇండియా అభిప్రాయంతో కొలంబో రాజ్యాలు ఏకీభవించలేదని కూడా ఆయన అన్నారు.

ఈ ప్రధాన సమస్యపై వ్యాఖ్యానించడం ఇదే ప్రథమం. ఇప్పటివరకు దానిపై బహిరంగంగా శ్రీమతి బండారనాయకే కాని, మిగిలిన రాజ్యాల ప్రతినిధులు కాని వ్యాఖ్యానించలేదు.

మినహాయింపులు లేకుండా చైనా ఆ ప్రతిపాదనలను ఎగురువల్ల ఆమోదించలేదు? అనిప్రశ్నించగా "అందులో పరస్పర విరుద్ధమైన అంశాలు, లోపాలు ఉన్నవి. అందుకేగాక కొన్ని విషయాలు అసందిగ్ధంగా కూడా వున్నవి." అని చైనా విదేశాంగ మంత్రి సమాధాన మిచ్చారు.

ఈ ప్రతిపాదనలపట్ల చైనా తన వైఖరిని మార్చుకొనడంలేదని గత రాత్రి పీటిని ప్రచురించడం సూచిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదనలపై ఇంత నిర్మొహమాటమైన విమర్శ ఇక్కడ ఇంత వరకు రాలేదు.

అనేక అంశాలపై ఇండియాకు గతవారం రోజులుగా చైనా ఎక్కువ నిరసన లేఖలు పంపినట్టు విశ్వసనీయ వర్గాలవారు చెల్లడిస్తున్నారు. వీటిలో ఎక్కువ భాగాన్ని ఇంత వరకు ఇక్కడ ప్రచురించలేదు.

ఇండియా పదే పదే తమ భూభాగంలోకి చొచ్చుకొని వస్తున్నదని కవ్వింపు చర్యలు కొనసాగిస్తున్నదని నవచైనా వార్తా సంస్థ నిన్న ఆరోపించింది.

ఇండియాలో దాంగ్‌కై-షేక్ మఠాధిపత్యగా ఏజంట్ల కార్య కలాపాలపై చైనా పంపిన నిరసనకు ఢిల్లీ పంపిన జవాబును పెకింగు ప్రభుత్వం నిన్న త్రోసిపుచ్చిందని నవచైనా వార్తా సంస్థ

"చైనా దురాక్రమణ స్వతంత్ర రాజ్యాలకు తీవ్రమైన ప్రమాదం"

—డాక్టర్ కుచుక్ హెచ్చరిక

పూనా, మార్చి 14—

సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుచుక్ నే డిక్కడ మాట్లాడుతూ, ఇండియాపై చైనా దురాక్రమణ ఒక్క భారత దేశానికే కాక, స్వతంత్రప్రియ రాజ్యాలన్నింటికికూడా ప్రమాదకరమని అన్నారు.

డాక్టర్ కుచుక్ "నేషనల్ డిఫెన్స్ అకాడమి" కేడట్ల నుద్దేశించి ప్రసంగిస్తూ సైప్రస్ వలనే ఇండియాకూడా దీర్ఘకాల పోరాటం అనంతరం స్వాతంత్ర్యాన్ని సంపాదించు కొన్నదని, ఇప్పుడు దురాక్రమణను ఎదుర్కొంటున్నదని, తన స్వాతంత్ర్యానికి ప్రమాదం సంభవించిన ఈ సందర్భంలో ఇండియాకు సైప్రస్ సానుభూతి సంపూర్తిగా లభిస్తుందని చెప్పారు

అన్ని స్వాతంత్ర్యప్రియ దేశాలుకూడా ఇండియాపట్ల సానుభూతి అందజేయగలవని అయన ఉద్ఘాటించారు

సైప్రస్ రక్షణ మంత్రి శ్రీ ఒస్మాన్ ఓర్కె మాట్లాడుతూ, సైప్రస్ చాల చిన్న దేశమని, ఇక్కడ వున్న నేషనల్ డిఫెన్స్ అకాడమివంటి సంస్థలు లేవని అన్నారు

అయితే ఇక్కడ శిక్షణ పొంది, భారతీయులతో కలసిమెలసి నడిచిన దేశ అచార వ్యవహారాలను గురించి తెలుసుకొనడానికై సైప్రస్ ఇక్కడకు కొంత మంది కేడెట్లను పంపుతుందని అయన చెప్పారు

అంతకు ముందు సైప్రస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుచుక్ బృందం "నేషనల్ డిఫెన్స్ అకాడమీ"వి పరిశీలించింది

ఎయిర్ వైస్ మార్షల్ కె ఎల్. పోంది వారికి స్వాగతం చెప్పి అకాడమీ కార్యకలాపాలను గురించి సంక్షిప్తంగా తెలియజేశారు

శ్రీ మల్లికార్జునగుప్త ఆరోగ్య స్థితి

ఆందోళనకరంగా వున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 14—పీరా లైసెన్సులను రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీనుంచి నిరాహార దీక్ష వహించి ఇటీవల అరెస్టు చేయబడి ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడిన శ్రీ మానేవల్లి మల్లికార్జునుడు గుప్త, తనకు డాక్టర్లు బలవంతంగా ఆహారం ఇస్తున్నందుకు నిరసనగా నిన్న రాత్రి నుంచి మౌనవ్రతం అవలంబించినట్టు తెలుస్తున్నది.

ఆయన పరిస్థితి క్షీణిస్తున్నదని, ఆందోళనకరంగా వున్నదని తెలుస్తున్నది.

శ్రీ టి. జె. ఎం. విల్సన్

విజయవాడ, మార్చి 14— రైల్వే పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ టి. జె ఎమ్. విల్సన్ గౌరవార్థం ఇండో-పశ్చిమ జర్మనీ రిపబ్లిక్ మిత్రత్వ సంఘంవారు నేటి సాయంత్రం ఏలిం వాణిజ్య మండలి కార్యాలయంలో విందు చేశారు.

సభకు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఏ. కరీం అధ్యక్షత వహించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ షెరీఫ్ హుస్సేన్ మహమ్మద్ స్వాగతం చెప్పారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ప్రసంగిస్తూ సంఘం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బంది తగ్గింపు సమస్య

లోకసభలో శ్రీ మురార్జీ వివరణ

న్యూఢిల్లీ మార్చి 14—కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలలో గల మిగులు సిబ్బందిని గురించి సమాచారం సేకరిస్తున్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోక సభలో తెలుపుతూ మిగులు సిబ్బందికి కొత్తగా యిటువైపున ప్రారంభించే పనులు అప్పగింతబడగల వన్నారు

ఈ సందర్భంలో చేయబడిన కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ ఈ అత్యవసర పరిస్థితిలో పొదుపును పాటించే నిమిత్తం ఎక్కడెక్కడ ఎంత సిబ్బందిని తగ్గించవచ్చునో ఒక ఉన్నతాధికార సంఘం పరిశీలిస్తున్న దన్నారు

ఇంతకు ముందు ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ శ్రీ ద్వివేది వగైరాలకు సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో మాటికి 20 వంతులు సిబ్బందిని తగ్గించడానికి నిర్ణయం జరిగినదన్న వార్తను ఖండించారు

అలా అన్నిశాఖలలోను ఒకే విధంగా సిబ్బందిని తగ్గించడం సౌజన్యంకాదని ఆయన అన్నారు.

శాంతియుతంగా చైనా-ఇండియా వివాద పరిష్కారం

పోలిష్ ప్రధాని విశ్వాసం

న్యూయార్క్, మార్చి 14—పోలెండు ప్రధాని శ్రీ జోసెఫ్ సిరంకివిచ్ విన్న మాట్లాడుతూ, చైనా-ఇండియా పరిహద్దు వివాదానికి శాంతియుత పరిష్కారాన్వేషణ జరుగుతుందని తాను పూర్తిగా విశ్వసిస్తున్నానన్నారు.

ఆయన ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తాను ఆశావాదినని, రెండు గొప్పజాతుల మధ్య అవగాహనే శాంతియుత పరిష్కారానికి ఏకైక మార్గమని తాను విశ్వసిస్తున్నానని తెలిపారు.

చైనా-ఇండియా పరిస్థితిపై, ఇండియాపై చైనా తిరిగి దాడి చేయగలదన్న ప్రధాని నెహ్రూ ప్రకటనపై అభిప్రాయాన్ని తెలియజేయాలని పోలిష్ ప్రధానిని అడిగారు.

ఇండియాలోని కొన్ని వర్గాలవల్ల దమన నీతిని అనుసరిస్తున్నందుకు పోలిష్ కమ్యూనిస్టుల విచారాన్ని ఆయన వ్యక్తపరచారు.

ఆలీన విధానం నుంచి ఇండియాను తొలగించడానికి కొన్ని శక్తులు ఆ దేశంలో ప్రయత్నిస్తున్నవని, ఈ శక్తులు శాంతియుత పరిష్కారాన్ని కూడా వాంఛించడం లేదని పోలిష్ ప్రధాని అన్నారు.

నెహ్రూ పట్ల తమ దేశ ప్రజలకు అపరిమితమైన కలదని. ఆయన ఆలీన విధానాన్ని కూడా తాము గౌరవిస్తున్నామని పోలిష్ ప్రధాని వివరించారు.



శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

'డాక్టర్ సి. ఆర్. రెడ్డి'

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య గ్రంథానికి అకాడమీ బహుమతి

విజయవాడ, మార్చి 14— స్వర్గీయ డాక్టర్ కట్టమంచి రామలింగా రెడ్డి జీవిత చరిత్రను వివరించే "డాక్టర్ సి. ఆర్. రెడ్డి జీవిత చరిత్ర" అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రెండు వేల రూపాయలను బహూకరించినట్టు తెలియవచ్చింది.

ఈ గ్రంథ రచయిత పండిత గొర్రెపాటి వెంకట సుబ్బయ్య. కృష్ణాజిల్లా ఘంటసాల వీరి స్వగ్రామం.

శ్రీ వెంకట సుబ్బయ్య లోగడ డాక్టర్ వట్టాలి, ఆంధ్రకేసరి ప్రకాశం, ఆచార్య ఎన్. జి. రంగా, గొట్టిపాటి బ్రహ్మయ్య, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు గారల జీవిత చరిత్రలు, అనేక సాహిత్య గ్రంథాలు, పరిశోధక వ్యాసాలు వ్రాశారు.

డాక్టర్ సి. ఆర్. రెడ్డి "మనలమ్మ మరణం" కావ్యకర్త, ఆంధ్ర యూనివర్సిటీకి వైస్-చాన్సలర్‌గా దాని అభివృద్ధికై అనన్య కృషి చేశారు.

కేంద్ర ప్రభుత్వం పన్నుల విధానం

న్యూఢిల్లీ, మార్చి 15—కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన పన్నుల ప్రతిపాదనలను గురించి కార్మిక పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య ఈ నెల 16 వ తేదీన ఇక్కడ జరుపనున్న 38 వ వార్షిక సమావేశంలో చర్చింపగలదని తెలియవచ్చింది.

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ

వ్యవహారాల పరిశీలనకు అయిదుగురు సభ్యులతో కాంగ్రెస్ ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 14—

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం నే డిక్కడ సమావేశమై పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్‌లకు జరుగనున్న ఎన్నికల వ్యవహారాల నిర్వహణకై అయిదుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.

శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, కాసు బ్రహ్మానందరెడ్డి, సూకల రామచంద్రారెడ్డి, వి. బి. రాజు, జలగం వెంగళరావు గారలు ఈ ఉపసంఘంలో సభ్యులు.

నేటి సాయంకాలం జరిగిన ఈ సమావేశానికి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ సంస్థ ఎన్నికలపై ఎ.ఐ.సి.సి జారీ చేసిన సర్క్యులర్‌ను గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

ఏప్రిల్ 20 మొదలు జూలై 6 లోపల ఎన్నికలు పూర్తి కావాలని కార్యవర్గం ఎ. ఐ. సి. సి కి సూచించింది.

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు

కృష్ణాజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలను గురించి కూడా కార్యవర్గం పరిశీలించింది.

ఈ నెల 12 వ తేదీలోగా అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుకు కొన్ని పేర్లు సూచించవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెస్‌ను వి.ఐ.సి.సి. కోరింది. కాని ఆ విధంగా ప్రదేశ్ కాంగ్రెస్ ఎవరి పేర్లను సూచించలేదు.

అందువల్ల ఎ. ఐ సి. సి మే అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయవచ్చునని తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక

శ్రీకాకుళం జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నికపై కూడా చర్చ జరిగింది.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు సంతాయిషీని పరిశీలించారు.

జిల్లా పరిషత్ వ్యవహారాలపై ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిదే బాధ్యత అని శ్రీ కృష్ణమూర్తి నాయుడు ప్రత్యారోపణ చేసినట్టు తెలుస్తున్నది.

జిల్లా పరిషత్ అధ్యక్ష పదవికి ఎవరు అభ్యర్థిగా వుండాలన్న విషయమై కాంగ్రెసు సభ్యులతో సంప్రతించ లేదని, రహస్య ఓటింగ్ జరపలేదని అందువల్ల ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిదే బాధ్యత అని కృష్ణమూర్తి నాయుడు ప్రత్యారోపణ చేశారు.

తిరిగి ఏప్రిల్ 21 వ తేదీన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమైనపుడు దీనిపై చర్చ కొనసాగుతుంది.

ఈ రోజు సమావేశంలో రాజెన్ బాబు దాతార్, బెంది కూర్మన్న గార్ల మృతికి సంతాపం ప్రకటించారు.

ఎన్నికల సంఘం సమావేశం

జగిత్యాల్, బద్వేల్ ఉపఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయానికై ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం రేపు జరుగుతుంది.

జగిత్యాల్ నియోజక వర్గానికి శ్రీ డి. హనుమంతరావు, బద్వేల్‌కు శ్రీ రత్న సభపతి కాంగ్రెస్ సభ్యులుగా నిర్ణయింపబడగలరని తెలుస్తున్నది.

మార్షల్ షావాలి న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 14—ఇండియాలో 19 రోజులపాటు పర్యటించే నిమిత్తం మొన్న ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మార్షల్ షావాలి ఇక్కడికి వచ్చారు.

ఆయనతోపాటు ఆయన కుమారుడు ప్రిన్స్ అబ్దుల్‌వాలి, కోడలు బిల్కిస్‌లు కూడా వచ్చారు.

వారికి పాలం విమానాశ్రయంలో విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్, ఆయన సతీమణి స్వాగతం చెప్పారు.

ఇక్కడకు రాగానే షావాలి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు.

పెక్కుమంది అఫ్ఘనిస్తాన్ జాతీయులు కూడా విమానాశ్రయానికి వచ్చారు.

షావాలి ఇండియా ప్రభుత్వం అతిథిగా ఈ దేశంలో పర్యటిస్తున్నారు.

వారు ఢిల్లీలో నాలుగు రోజులు గడిపి తర్వాత సంగల్, హైదరాబాద్, బొంబాయి, బెంగుళూరు మొదలైన ప్రాంతాలను సందర్శిస్తారు.

షావాలితో శ్రీ నెహ్రూ సమావేశం

ప్రధాని నెహ్రూ మొన్న మార్షల్ షావాలిని కలుసుకుని సుమారు గంటసేపు సంభాషణలు జరిపారు.

శ్రీ జయనారాయణ్ వ్యాస్ మరణం

రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ, మార్చి 14—రాజ్యసభ సభ్యుడు, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీజయనారాయణ్‌వ్యాస్ నే డిక్కడ మరణించారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు.

శ్రీ వ్యాస్‌కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆయన భౌతికకాయాన్ని రేపు ఉదయం విమానంలో జోధపుర్ తీసుకొని వెడతారు.

కొలంబో ఫుట్‌బాల్ పోటీలు

ఆంధ్ర - సింహళం జట్టులమధ్య డ్రా

కొలంబో, మార్చి 14—ఇక్కడ జరుగుతున్న దక్షిణప్రాంతం సెంటాగ్యులర్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో నేడు ఆంధ్రప్రదేశ్ - సింహళం మధ్య జరిగిన పోటీ డ్రాతో ముగిసింది.

ఆంధ్ర జట్టు కెప్టెన్ జన్నిక్విర్ ఒక గోలు చేయగా, అట నాలుగు నిమిషాలలో ముగుస్తుండగా సింహళం జట్టుకు ఒక గోలు లభించి పోటీ డ్రా అయింది.

నైరోబి, మార్చి 14— ఇక్కడ లఘు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం ఇండియా ప్రభుత్వం కీన్యా ప్రభుత్వానికి సుమారు లక్ష రూపాయల విలువగల చేనేత వస్త్రాలు, ఇతర పరికరాలు సరఫరా చేయనున్నది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, మార్చి 14—

ఓపెనింగ్	...	34.82
క్లోజింగ్	...	34.86

దేశంలో బియ్యం సేకరణ కార్యక్రమం

ఆరు లక్షల టన్నులు లభ్యం కావచ్చునని పాటిల్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 14— 1963 సంవత్సరంలో దేశంలో తలపెట్టిన బియ్యం సేకరణ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సుమారు ఆరు లక్షల టన్నుల బియ్యం లభ్యం కాగలవని ఆశిస్తున్నట్టు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మొన్న చెప్పారు.

ఈ సంవత్సరం దేశంలో గోధుమ పంట హెచ్చుగా వుంటుందని భావిస్తున్నారు. ఈ దృష్ట్యా ధరలు పడిపోకుండా చూసే నిమిత్తం ప్రభుత్వం సరకును కొనుగోలు చేయాలనియోచిస్తున్నట్టు ఆయన చెప్పారు

తన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మొత్తం మీద ఈ ఏడాది పంటల పరిస్థితి బాగానే వుండగల దన్నారు.

ఒక మండలంనుంచి వేరొక మండలానికి బియ్యం రవాణా నిషేధాన్ని గురించి శ్రీ పాటిల్ ప్రస్తావిస్తూ ఇంకా ఈ నిషేధాన్ని ఉపసంహరించే స్థితి రాలే దన్నారు.

అయితే ఎప్పటి కప్పుడు ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించ గల దన్నారు.

ఈ సమావేశంలో జరిగిన చర్చలో విదేశీ లెవీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంపొందించడానికి చర్యలు తీసుకొనాలని కొందరు సభ్యులు సూచించారు.

చక్కెర పరిశ్రమను గురించి చెరకు ఉత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకతను గురించికూడా ఈ సమావేశం పరిశీలించింది.

చెరకు ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ఉత్తరప్రదేశ్, బీహార్‌లకు వచ్చే ఏడాది తగిన తోడ్పాటు లభించ చేయగలమని మంత్రి హామీ యిచ్చారు.

యూనివర్సిటీలకు మంజూరైన గ్రాంట్లు

వినియోగం కాకపోవడంపై ఆడిట్ నివేదికలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 15 — యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారు విశ్వవిద్యాలయాలకు యిచ్చిన గ్రాంట్లను వినియోగించుకొనడంలో జరుగుతున్న ఆలస్యాన్ని గురించి యు. జి. సి. వార్షిక లెక్కల ఆడిట్ రిపోర్టులో వెల్లడింపబడింది.

యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్‌కు చెందిన గతనాలుగు సంవత్సరాలఅక్కౌంట్సు వాటి ఆడిట్ రిపోర్టులు నిన్న లోకసభకు అందజేయబడినవి.

ఈ నాలుగు సంవత్సరాలలో అంటే 1956—57 నుంచి 1961—62 వరకు ఇండియా ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్లు కమిషన్‌కు 39.45 కోట్ల రూపాయల గ్రాంట్లు చెల్లించింది.

దీనిలో 1961-62 లో 1125.68 లక్షలు యివ్వబడినది.

బొంబాయిలోని ఎస్. ఎన్. డి. టి మహిళల యూనివర్సిటీ అభివృద్ధి పథకాల అమలుకు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ మంజూరు చేసిన అయిదు లక్షల రూపాయల ప్రత్యేక గ్రాంటు ఇంకా వినియోగపడక పోవడాన్ని ఆడిట్ నివేదిక ప్రస్తావించింది

ఇలాగే మరికొన్ని యూనివర్సిటీలు గ్రాంట్లను వినియోగించుకొనలేదని కూడా ఈ నివేదిక పేర్కొన్నది.

లైసెన్సు లేని స్వర్ణకారులు

14 కేరట్ల నగల తయారీ విషయమై త్వరలో ఒకప్రకటన వెలువడ గలదట

రాజకోట, మార్చి 14— లైసెన్సు లేని స్వర్ణకారులు కూడా 14 కేరట్ల బంగారపు ఆభరణాలను తయారు చేయడానికి వీలు కలిగిస్తూ కొంత రోజులలోనే ఒక ప్రకటన వెలువడవచ్చునని బంగారం కంట్రోలు బోర్డు అధ్యక్షుడు శ్రీ జి. బి. కోటక్ నిన్న ఇక్కడ చెప్పారు.

లైసెన్సుల కోసం దరఖాస్తు చేసిన స్వర్ణకారులు, అని వచ్చే లోపుగానే తమ పనిని తాము నిర్వహించుకొనవచ్చునని ఆయన అన్నారు.

కొలంబో సూచనలకు కొన్ని షరతులతోనే చైనా ఆమోదం

—సిరిమావోకు చౌ ఎన్-లై లేఖ

కొలంబో, మార్చి 14—

కొన్ని షరతులతో కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించ గలదని తెలుస్తున్నది.

చైనా ప్రధాని చౌ ఎన్-లై సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావోకు తాజాగా వ్రాసిన లేఖ ద్వారా ఈ విషయం స్పష్టమౌతుంది.

ఈ లేఖను పెకింగ్‌లోని సింహళం రాయబారి శ్రీ ఎ. బి. పెరీరా మొన్న ఇక్కడికి తీసుకువచ్చారు.

ఇది యిలా వుండగా, కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించేటట్టు ఆరబ్ రిపబ్లిక్‌ను తనపలుకుబడిని వినియోగించమని కోరుతూ సింహళం, బర్మాలు ప్రెసిడెంట్ నాసర్‌కు సంయుక్త విజ్ఞాపన చేసినవి.

ఈ అభ్యర్థనకు సమాధానంగానే అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీ సబ్రీ వచ్చేమాసం పెకింగ్ సందర్శించ నున్నారు.

తమ కృషి విఫలమైతే, కొలంబో ప్రతిపాదనలను ఆమోదించ వలసిందిగా ఆరు ఆలీన రాజ్యాలు పెకింగ్‌కు తిరిగి విజ్ఞప్తి చేయాలని సింహళ ప్రభుత్వానికి ఆరబ్ రిపబ్లిక్ తెలియజేసినట్టు.

ఎడు అంబ్యులెన్సు వ్యానులు

సైనికుల వినియోగార్థం మధ్యప్రదేశ్ విద్యార్థులచే కానుక

భోపాల్ మార్చి 15—సైనిక శాఖకు చెందిన వర్క్‌షాపులో నిర్మించిన ఏడు అంబ్యులెన్సు కార్లను మధ్యప్రదేశ్ విద్యార్థులు సైనికుల వినియోగానికి బహుమతిగా ప్రధాని నెహ్రూకు సమర్పించగలరని మొన్న ఇక్కడ తెలియచేసింది.

ప్రధాని నెహ్రూ మధ్యప్రదేశ్‌లో రెండు రోజులపాటు పర్యటించే నిమిత్తం నేడిక్కడకు వస్తున్నారు.

భోపాల్‌లో 34.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గాంధీ మెడికల్ కాలేజికి శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేయబడుతున్న బహిరంగసభలో ప్రసంగిస్తారు.

గ్రామీణ స్వయంపాలన సేవాదళం కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. జిల్లాలోగల భారీ విద్యుత్పరికరాలప్యాక్టరీని సందర్శిస్తారు. అనంతరం ఆయన విమానంలో బయలుదేరి భిలాయ్ వెళ్ళి అక్కడి ఉక్కుకర్మాగారాన్ని సందర్శిస్తారు.

భిలాయ్‌నుంచి రాయపూర్ వెళ్ళి అక్కడ నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కాలేజి భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఇంజనీరింగు కళాశాలవిద్యార్థులు బహుమతులుగా సమర్పించే ఏడు అంబ్యులెన్సు కార్లను శ్రీ నెహ్రూ స్వీకరిస్తారు. శుక్రవారం ఉదయానికి భిలాయ్‌నుంచి విమానంలో ఢిల్లీ చేరుకుంటారు.

జాతీయ రక్షణ నిధి

శ్రీ జి. డి. నాయుడుచే రెండున్నర లక్షలు విరాళం

కోయంబత్తూరు, మార్చి 14— కోయంబత్తూరుకు చెందిన ప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ జి. డి. నాయుడు నేడు జాతీయ రక్షణ నిధికి రెండున్నర లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన ప్రత్యేక సభలో ఈ మొత్తాన్ని మద్రాసు రాష్ట్రి ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు అందజేశారు.

శ్రీ కామరాజ్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, జాతీయ రక్షణ నిధికి మద్రాసు రాష్ట్రంలో వ్యక్తులనుంచి వచ్చిన విరాళాలలో ఇదే పెద్ద మొత్తమన్నారు.

శ్రీ నాయుడు సైనికుల కోసమై తన ఫ్యాక్టరీలో తయారైన పది లక్షల బ్లేడులను కూడా బహూకరించారు

ఆయన కుమార్తె తన బంగారపు గాజుల జతను ముఖ్యమంత్రికి సమర్పించింది.

క్యూబానుంచి రష్యన్ సైనిక నిపుణుల పయనం

మాస్కో, మార్చి 15 — సోవియట్ సైనిక నిపుణులు క్యూబానుంచి మార్చి పదవ తేదీన రష్యా బయలుదేరినట్టు మొన్న హవానాలోని "ప్రవదా" విలేకరి తెలియజేశారు

క్యూబన్ ఉన్నతాధికార మండలితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం తమ కర్య తీసుకున్నట్టుగా ఆ విలేకరి ప్రకటిస్తున్నారు.

కాశ్మీర్ సమస్యపై తిరిగి కరాచీలో చర్చ

కలకత్తా సభలో నిర్ణయం

కలకత్తా, మార్చి—కాశ్మీర్, తదితర సమస్యలపై ఏప్రిల్ 21 నుంచి తిరిగి కరాచీలో అయిదవసారి చర్చలు సాగించడానికి ఇండియా, పాకిస్తాన్‌లు నిశ్చయించినట్టు ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలకు సన్నిహితులైన వారు నేటి రాత్రి ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కరాచీ సమావేశంలో ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య ఏర్పడిన విభేదాలు యథాతథంగా అలాగే వున్నట్టు నేటి చర్చలలో తేలింది.

పోతే, మూడు రోజులపాటు జరిగిన ఈ చర్చలలో కుదిరిన ఏకాభిప్రాయమేమంటే— చర్చలను తిరిగి కొనసాగించాలని సర్దార్ స్వర్ణసింగ్, శ్రీ భుట్టోలు అంగీకారానికి వచ్చారు.

నేటి సమావేశంలో కాశ్మీర్ సమస్యపై స్వల్పంగానే చర్చ జరిగింది.

పాకిస్తాన్ కొన్ని సూచనలను చేసిందట గాని నేటి సమావేశంలో అవి చర్చనీయాంశాలు కాలేక పోయినవట.

అందువల్ల, తిరిగి కరాచీలో సమావేశం కావాలని ఉభయ నాయకులు నిర్ణయించుకున్నారట.

ఉభయ దేశాల మధ్యగల సరిహద్దు సమస్యలను మంత్రుల స్థాయిలో ప్రత్యేకంగా చర్చించుకోవాలనికూడా వీరు ఏకాభిప్రాయానికి వచ్చారట.

అయిదవసారి చర్చలు జరిగే అవకాశం నేటి సాయంత్రం వరకు కనిపించలేదు.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ కొన్ని కొత్త ప్రతిపాదనలు చేసిన తరువాతనే సంభాషణలను తిరిగి కొనసాగించడానికి ఇండియా అంగీకరించినట్టు తెలియవచ్చింది.

ఈ ప్రతిపాదనలు ఎలాంటివో తెలియజేయడానికి ఈ వర్గాలవారు విరాకరించారు.

తమ యిష్ట వచ్చిన ధోరణిలోనే సంభాషణలు సాగాలని ఇండియా ఎన్నడు పట్టుపట్టలేదని, ఏ కొత్త సూచననైనా పరిశీలించడానికి అది ఎల్లప్పుడు సిద్ధంగానే వున్నదని ఈ వర్గాలవారు వివరించారు.

కలకత్తా సమావేశం జరగడానికి పూర్వం వున్న విభేదాలు ఇప్పుడు స్వల్పంగానైనా సన్నగిలక పోయినప్పటికీ, ఉభయ దేశాల మధ్య మైత్రిపూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పడడానికి వీలుగా ఆదరణయోగ్యమైన ఒప్పందం కుదురుతుందేమోనన్న ఆశతోనే ఇండియా ప్రతినిధి వర్గం సంభాషణలు కొనసాగడానికి అంగీకరించింది.

కలకత్తా సంభాషణలపై సంయుక్త ప్రకటనను రూపొందించడానికి సర్దార్ స్వర్ణసింగ్, శ్రీ భుట్టోలు నేటి రాత్రి తిరిగి సమావేశమైనారు.

ఈ సంయుక్త ప్రకటన రేపు ఉదయం విడుదల కాగలదు.

బొకారో ఉక్కు కర్మాగారం

స్థాపన విషయమై అమెరికా నిపుణులు త్వరలో తమ నివేదిక ప్రకటించగలరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 15 — గత సంవత్సరంలో ఇండియా వచ్చి ఆరు నెలల పాటు పరిశోధన సాగించిన అమెరికా ఉక్కు సంస్థ నిపుణుల బృందం తన నివేదికను పూర్తి చేసిందని, బొకారోలో నాలుగవ ఉక్కు కర్మాగారం స్థాపన విషయమై తన నివేదికను త్వరలో అమెరికా ప్రభుత్వానికి అందజేయగలదని తెలుస్తున్నది.

బొకారోలో ఉక్కు కర్మాగారం స్థాపన సాధ్యమేనని ఈ నిపుణులు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

రూర్కెలా, దుర్గాపూర్‌లలో లోటుపాట్లు, విలంబనలు జరగడానికి ముఖ్య కారణమైన వస్తుత మేనేజిమెంట్ పద్ధతి విషయంలో మాత్రం ఈ నిపుణుల బృందం సందేహం ప్రకటించిందని, బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణంలో పాల్గొనడంలో అమెరికాకు ఇంతకంటే మరొక ఆత్యంతరం ఏదీ లేదని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయమై రాయబారి బ్రౌన్‌వెల్ గాల్‌బ్రెత్ అమెరికా ప్రభుత్వానికి గట్టిగా సిఫార్సు చేశారని, కెనెడి ప్రభుత్వం దీనిని సానుభూతితో పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

లారీ డ్రయివర్లకు పోలీసు అధికారి హెచ్చరిక

మితిమీరిన వేగంతో నడిపేవారి పట్టివేతకు ఏర్పాట్లు చేసినట్టు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 14—

విజయవాడలో బందరు రోడ్డుపై లారీ ప్రమాదాల నివారణకు తాత్కాలికమైన "ట్రాఫిక్ ఐలెండ్స్" ఏర్పాటు చేశామని, మితిమీరి వేగంగా లారీలను నడిపే డ్రయివర్లపై తీవ్ర చర్యలు తీసుకొనగలమని అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. జగన్మోహన్ నేటి రాత్రి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

బందరు రోడ్డుపై ఇటీవల లారీ ప్రమాదాలు అధికం కావడం దృష్ట్యా అమెరికన్ అనువత్రి నుంచి మొగల్‌రాజపురం రోడ్డు వరకు "ట్రాఫిక్ ఐలెండ్స్"ను ఏర్పాటు చేయాలని నిన్న "ఆంధ్రజ్యోతి" సూచించిన విషయం పాఠకులకు విదితమే.

ప్రస్తుతానికి డ్రమ్ములతో తాత్కాలికమైన "ట్రాఫిక్ ఐలెండ్స్" ఏర్పాటు చేశామని, వీటిని అమెరికన్ అనువత్రినుంచి రైల్వే పోలీసు కార్యాలయం వరకు మొత్తం ఎనిమిదిచోట్ల ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.

త్వరలోనే తాత్కాలిక "ట్రాఫిక్ ఐలెండ్స్"ను ఏలూరురోడ్డుపైకూడా ఏర్పాటు చేయబోతున్నట్టు ఆయన తెలిపారు.

"స్పీడ్ ట్రాప్"లను కూడా ఏర్పాటు చేశామని, వేగంగా లారీలను నడిపే డ్రయివర్లు జేలిలో పట్టుబడిపోతారని ఆయన తెలియజేశారు అలాంటి వారిపై తీవ్రచర్యలు తీసుకొనగలమని ఆయన హెచ్చరించారు.

శాశ్వతమైన "ట్రాఫిక్ ఐలెండ్స్"ను ఏర్పాటు చేయవలసిన బాధ్యత పురపాలక సంఘంపై తలపవని, ఈ స

పశ్చిమ గోదావరి లోకల్ లైబ్రరీ అథారిటీ

ఖాళీ అయిన స్థానాలకు సభ్యుల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మార్చి 15—ఇటీవల ఏలూరు పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ సభ్యుల ఎన్నికలలో తాడేపల్లిగూడెం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కోదే వెంకటరావు, పాలకొల్లు పురపాలక సంఘ సభ్యులు శ్రీ విమ్మల సూర్యనారాయణ గారలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ కోదే వెంకటరావు పేరును శ్రీ ఎన్. రాజ వీరయ్య ప్రతిపాదింపగా శ్రీ పూడి అప్పలస్వామి బలపర్చారు. శ్రీ సూర్యనారాయణ పేరును శ్రీ చోడగిరి వెంకట్రావు ప్రతిపాదించగా శ్రీ ఆర్. శ్రీరామరావు బలపర్చారు.

ఎన్నిక అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కౌన్సిలర్లకు ఏలూరు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ తేనీటివిందు విందు చేశారు.

"నూలు ధరలను తగ్గించాలి"

ప్రభుత్వానికి సత్తెనపల్లి చేనేత శ్రామికుల విజ్ఞప్తి

సత్తెనపల్లి, మార్చి 15—సత్తెనపల్లి చేనేత పారిశ్రామిక యువజన సంఘం కార్యవర్గం చేనేత పారిశ్రామిక సహకార సంఘం భవనంలో శ్రీ అనంత పెదపుల్లయ్య అధ్యక్షతను సదస్సు తేదీన సమావేశమైంది

నూలు, రంగులు తదితర ముడి సరకులపై విధించిన కొత్త పన్నులను రద్దు చేయాలని, నూలు, రంగుల ధరలను తగ్గించాలని, 40 అంగళాల వెడల్పుకు మించిన వస్త్రాలను చేనేతకు కేటాయించాలని సమావేశంలో తీర్మానించారు.

సమావేశానికి ముందుగా రాజేన్‌బాబుకు జోహార్లర్పిస్తూ తీర్మానించారు నిరుద్యోగులైన స్వర్గకారులకు ఉపాధులు కల్పించాలని కూడా తీర్మానించారు.

తెనాలిలో ఉపాధ్యాయునికి సన్మానం

ఏడువేల రూపాయల సమర్పణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 15— స్థానిక తాలూకా హైస్కూల్ రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. ఎస్. నారాయణమూర్తికి నగదు యిచ్చి సత్కరించడానికి తాలూకా హైయర్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయ నాటక సంఘంవారు, "పాండవ ఉద్యోగ విజయములు" నాటకం ప్రదర్శించారు.

హైస్కూలుకు శ్రీ నారాయణమూర్తి చేసిన సేవలను ప్రస్తుతిస్తూ శ్రీ టి. వీ శాస్త్రి ప్రసంగించారు.

ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులు ఏడు వేల రూపాయలు విరాళ మిచ్చారని జిల్లా సెషన్సు కోఆపరేటివ్ బ్యాంకి ప్రెసిడెంట్ శ్రీ కె రెడ్డెమ్మ ప్రకటించారు

శ్రీయుతులు యన్. సుబ్బారావు (సూపరింటెండింగ్ ఇంజనీర్), ఎస్. కె. ప్రకాశరావుకూడా ప్రసంగించారు.

శ్రీ నారాయణమూర్తి తనకు జరిగిన సత్కారానికి ఉచిత రీతిని కృతజ్ఞత వెల్లడించారు.

నగదు, వస్తు రూపంలోని వచ్చిన విరాళాలను శ్రీ శాస్త్రి తదివారు.

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, మార్చి 15—

వెండి 1 కిలో గ్రా	236-00
,, 10 గ్రా	2-40

బొంబాయి మార్కెట్

అమృదం	160-50
వేరుశనగ	211-00
ఆవిసెగింజలు	82-68
పత్తి గింజలు	95-95

ధాన్యం

పాత అక్కుళ్ళు ధాన్యం 75 కిలో	27-00
పాత యస్. కె. కె. ధాన్యం ,,	29-00
పాత 24 నెంబరు ధాన్యం ,,	33-00 34-00
కొత్తఅక్కుళ్ళుధాన్యం 75 ,, లుగల	24-00
పాత అక్కుళ్ళు బియ్యం 100 కిలో	57-00
పాత యస్. కె. కె. ,, 100 కిలో	62-00
పాత నెంబర్లు ,, 100 కిలో	73-00
కొత్త అక్కుళ్ళు ,, 100 కిలో	43-00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	195-00
పాతవి	245-00
రాజమండ్రిలో కొత్తవి	190-00
పాతవి	220-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	175-00
వండువి	220-00
పాలకొల్లులో కొత్తవి	175-00
,, పాతవి	230-00

శ్రీ ఊటుకూరి రంగారావు మృతి

రచయిత, సంఘ సేవకుడు

ఖమ్మం, మార్చి 15—ప్రఖ్యాత రచయిత, జిల్లా కాంగ్రెసు నాయకుడు, జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఊటుకూరి రంగారావు గుండెనెప్పి, రక్తపుపోటు వచ్చి 11 వ తేదీ రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు.

ఈ వార్తవినగానే ఖమ్మంజిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా, యితర కాంగ్రెసు కార్యకర్తలు శ్రీయుతులు కె.నాగభూషణం, శ్రీ సంతుకుమార్, అనేకమంది కవులు, రచయితలు, కళాకారులు వెళ్ళి కడసారి ఆయనను చూసి వచ్చారు.

శ్రీ రంగారావు మృతికి చింతిస్తూ శ్రీపుల్లా బొట్ల వెంకేశ్వర్లు ఒక సంతాప ప్రకటన చేశారు.

నెల్లూరు పరిషత్ స్థాయీ సంఘాల సమావేశం

వివిధ పద్దులు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మార్చి 15— నెల్లూరు జిల్లా పరిషత్ ప్రథమ స్థాయీ సంఘం సమావేశం మొన్న ఇక్కడ కలెక్టర్ శ్రీ ఎం. వి గోపాల్ అధ్యక్షతన జరిగింది.

బి.టగుంట బ్రాహ్మణక్రాక, కలిగిరి—వోలేటి వారి పాలెం రోడ్లను హైవేను కాకవారికి బదిలీ చేయడానికి సిఫారసు చేశారు ఈ రోడ్ల నిర్వహణకు చినక్రాక పంచాయతీ సమితి తన అనుకూలతను వెలిబుచ్చినందున ఈ సిఫారసు చేశారు.

జిల్లాలోని రోడ్ల నిర్వహణకు రెండవ దఫాగా 2,48,645 రూపాయలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని అన్ని సమితులకు కేటాయింపు చేస్తారు.

జిల్లా పరిషత్‌వారి 30 వయాపైప్‌లైన గాంటుల రూపంలో ఖర్చుపెట్టకుండావున్న 94 వేల రూపాయలను వెలగండ్ల, చేజర్ల, కోట, తోటపల్లి, గూడూరు, వెంకటాచలం పంచాయతీ సమితులలోని రోడ్ల పనులకు వినియోగించడానికి కేటాయించారు.

పరిషత్ రెండవ స్థాయీ సంఘ సమావేశంకూడా కలెక్టర్ అధ్యక్షతన సన్న జరిగింది.

వ్యవసాయదారులు ఆయిల్ ఇంజన్‌లు, ఎలక్ట్రిక్ మోటారులు, పంపు సెట్లు కొనుక్కొనేందుకు బుణాలు మంజూరు చేయడానికి అదనంగా 50 వేల రూపాయలు కేటాయించారు.

ఈ ఏడాది చిన్ననీటి పథకం కార్యక్రమం కింద కలిగిరి సమితిలో నాలుగు చిన్ననీటి పథకాలు, ప్రత్యేక చిన్న నీటి పథకం కింద దర్శి సమితిలో నాలుగు చిన్న నీటి పథకాలు చేపట్టడానికి స్థాయీ సంఘం నిర్ణయించింది.

గూడూరు, రాపూరు, కొరిమెర్లలోని ప్రభుత్వ బాలుర వసతిగృహాలు, కొరిమెర్లలోని బాలికా వసతి గృహం కూడా ఈ ఏడాది కొనసాగించాలని మూడవ స్థాయీ సంఘం సిఫారసు చేసింది.

వసతిలో కూడిన ఉపకార వేతనాలకు 34 వేల రూపాయలు, షెడ్యూల్డ్ కులాల వారికి 22 వేల రూపాయలు, వెనుకబడిన తరగతులకు 7,200 రూపాయలు వ్యయ పరచడానికి ఆమోదించారు.

ప్రభుత్వోద్యోగుల వినిమయ సహకార సంఘం విక్రయశాల

ఏలూరులో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మార్చి 15 — పదవ తేదీన ఏలూరు ప్రభుత్వ ఉద్యోగుల వినిమయ సహకార సంఘం విక్రయశాలకు జిల్లా కలెక్టర్ శ్రీ జి ఆర్. నాయర్ పారంభోత్సవం చేశారు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సయ్యద్ ఏరావత్ హుస్సానీ సభకు అధ్యక్షత వహించారు.

దూసరా తగ్గించాలని, నైపుణ్యంతో పోర్చును నిర్వహించాలని శ్రీ నాయర్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఏరావత్ హుస్సానీ మాట్లాడుతూ దేశ ఆర్థిక సౌభాగ్యం ఇటువంటి సహకార సంఘాల బాగోగుల మీదనే ఆధారపడి వుంటుందని చెప్పారు. పోర్చు అధ్యక్షులు శ్రీ కె. బాసిరాజు సభికులకు స్వాగతం చెప్పారు.

మంచినీరు అడ్డగగా వచ్చిన తగాదాలో ఒకని మృతి

వెల్లూరులో సంఘటన

వెల్లూరు, మార్చి 15 — ఇటీవల ఇక్కడొక కన్ను మంచినీరు ఇవ్వడానికి నిరాకరించినందున, జరిగిన కొట్లాటలో ఒక హోటల్ పనివాడు మరణించాడు.

కున్హన్ అనే హోటల్ పనివాడు రాజగోపాల్ అనే మరొక హోటల్ పనివాడికి ఒక కన్ను మంచినీరు ఇవ్వవలసిందిగా కోరాడు. రాజగోపాల్ యివ్వడానికి నిరాకరించగా వరస్పర దూషణలకు దిగారు ఇంతలో అబ్బు అనువాడు వచ్చి కున్హన్‌తో కలసి రాజగోపాల్‌నదూషించాడు వాదోపవాదాలు కలసి రాజగోపాల్‌ను మోచేతులతో పొట్టలో పొడిచారని పోలీసుల వల్ల తెలుస్తున్నది ఒక హోటల్ యజమాని వచ్చి కొట్లాటలో కలుగజేసుకొని రాజగోపాల్‌ను త్రోసివేశాడు. తరువాత చూడగా అతడు చనిపోయి వున్నాడు.

శవపరీక్ష జరిగింది. జీర్ణకోశానికి గాయాలు తగిలినందున మరణించాడని పంచాయతీదారులు తీర్పుచెప్పారు.

పోలీసులు కొట్లాటలో పాల్గొన్న ముగ్గురినీ అరెస్టు చేశారు.

పొగాకుపై సర్ ఛార్జి విధింపు

తీసివేయాలని ఏలూరులో నాటు పొగాకు ఉత్పత్తిదారుల మహాజన సభ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మార్చి 15—ఇటీవల ఏలూరు సహకార భూమి తనఖా బ్యాంకిలో ఏలూరు, చింతలపూడి తాలూకాలకు చెందిన నాటు పొగాకు ఉత్పత్తిదారుల మహాజనసభ జరిగింది శ్రీ మాగంటి సీతారామదాసు సభకు అధ్యక్షత వహించారు

ప్రారంభంలో తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ తీర్మానించారు.

తర్వాత ఏలూరు, చింతలపూడి తాలూకాల పొగాకు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.

కొత్త బడ్జెట్‌లో పొగాకుపై విధించిన అధిక పన్ను, సర్ ఛార్జి కొనుగోలు దారునికే వర్తించినప్పటికి, నూటిగా పొగాకు పండించే రైతుమీదనే పడుతున్నట్టుగా రైతులు ఆందోళనపడుతున్నారని, అసలు పొగాకు కొనుగోలు శక్తి తగ్గిపోతుందేమోనని భయపడుతున్నారని, కనుక పొగాకు ధర కంట్రోలుచేయాలని కోరారు. కంట్రోలు ఏర్పాటు చేసే ముందు 5 సంవత్సరాల ధరలు తీసుకొని, దామాషాగా నిర్ణయించాలని, ఉత్పత్తి ధరలు నిర్ణయించడంలో ఇతర వస్తువులమీద తీసుకున్న విధంగా ఎకరాకు అయ్యే ఖర్చుపై 1½ రెట్ల ఖర్చుతో కలిపి ఎకరానికి మూడువుట్ల పంట మీద ధర నిర్ణయించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

1962-63 సంవత్సరంలో పొగాకుపై విపరీతంగా డ్యూటీ పెంచబడినదని, డ్యూటీమే కాకుండా సర్‌ఛార్జి కూడా విధించారని, మొత్తం డ్యూటీ. సర్‌ఛార్జి కలిపి మార్కెట్‌లోనికే పుట్టి పొగాకు ఖరీదు కంటె డ్యూటీమే ఎక్కువగా వుండడం ఆశ్చర్యకరంగా వుందని, కనుక కనీసం సర్‌ఛార్జి అయినా తీసివేయాలని కోరుతూ తీర్మానించారు.

ఏలూరు, చింతలపూడి తాలూకాల నాటు పొగాకు రైతులకు ప్రత్యేక సహకార బ్యాంకి స్థాపించుకొనుటకు కూడా తీర్మానించారు.

భట్టిప్రోలులో కలరా వ్యాప్తి

50 మందికి వ్యాధి సోకగా 15 మంది మరణం

రేపల్లె, మార్చి 15— భట్టిప్రోలు గ్రామంలో 11వ తేదీనుంచి కలరా వ్యాపించి ప్రస్తుతం ఉధృతంగా ఉన్నది.

యిప్పటికి 50 మందికి వ్యాధి తగలగా, 5 మంది తప్పిపోయారు. భట్టిప్రోలు పంచాయతి ఆరోగ్య సిబ్బంది, జిల్లా ఆరోగ్య సిబ్బంది కలరా నిరోధక చర్యలు తీసుకుంటున్నారు.

సామర్లకోటలో పొగాకు వర్తకుల హర్తాల్

సామర్లకోట మార్చి 15— పొగాకుపై ప్రభుత్వం విధించిన అధికపన్నులకు నిరసనగా స్థానిక బుబాకో మర్చంట్స్ అసోసియేషన్‌వారు పట్టణంలోని చుట్టల దుకాణాలను 9 వ తేదీన మూసివేశారు.

పెంచిన పన్నులను ఉపసంహరించాలని శ్రీ సమయం వీ రాజు అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు.

చుట్టల తయారుపై విధించిన అధిక పన్నులను తగ్గించాలని మునిసిపల్ కమిషనరును కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

మైసూరు లెజిస్లేటివ్ అసెంబ్లీలో సమైక్య వ్రతిపత్ర నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నవని బెంగుళూరు వార్త.

విజయవాడలో జరిగిన నాటక పోటీలలో "ప్రెసిడెంట్ పట్టయ్య" అను నాటకాల ప్రదర్శించి ఆరు ప్రథమ బహుమతులు పొందిన నెల్లూరు నటీ నట సమాఖ్యవారు

మరికొన్ని విద్యాసంస్థల వార్షికోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మార్చి 15— స్థానిక పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థి సంఘం తృతీయ వార్షికోత్సవాలు ఇటీవల ఇక్కడ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆవరణలో జరిగాయి. ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త అధ్యక్షత వహించారు.

విద్యార్థిసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ కె. కలపతిరావు వివేచిక చదివారు. కాలేజి క్రీడా కలాపాల వివేదికను పిజికల్ డైరెక్టర్ శ్రీ ఎం. జాన్‌విక్లిఫ్ చదివారు. స్థానిక ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ గోపాలకృష్ణమూర్తి పీఠాలు ఉపన్యాసమిస్తూ దేశాభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. మన పూర్వీకులు నెలకొల్పిన సదాచారాలు అనుసరించ వలసిందిగా ఆయన చెప్పారు.

ఆటలు, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి శ్రీమతి యస్. సుబ్బులక్ష్మి బహుమతి ప్రదానం చేశారు.

మొదటి రోజున జరిగిన సభలో విద్యార్థి సంఘ తరపున ప్రిన్సిపాల్ శ్రీ సి. బి గుప్త ప్రముఖ సినీనటుడు శ్రీ ఎం బాలయ్యకు పట్టుశాలువా యిచ్చి సత్కరించారు. ఆ సభకు శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ బాలయ్య తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞత వెల్లడిస్తూ మానవ జీవితంలో లలితకళల ప్రాముఖ్యాన్ని వివరించారు.

శ్రీ ఎం. విశ్వనాథయ్య వందన సమర్పణ చేశారు.

విద్యార్థులు, అధ్యాపకబృందం కలసి నాటికలు ప్రదర్శించారు.

తుని పాఠశాల

తుని, మార్చి 15—తుని శ్రీ రాజావారి ఉన్నత పాఠశాల 59 వ వార్షికోత్సవం 9 వ తేదీన జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ డి. భాస్కరరావు అధ్యక్షత వహించారు. తుని మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్. జె సుందరరావు విద్యా విషయక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పులగుర్త వెంకటరత్నం అధ్యక్షులను సభకు ఎరుకపరిచారు.

పాఠశాలాభివృద్ధిని ఆశిస్తూ దానిని స్థాపించిన తుని శ్రీ రాజావత్సవాయవారి ఋణం మనసను శ్లాఘిస్తూ శ్రీ కృష్ణమూర్తి పద్యాలు చదివారు. కొంత మంది విద్యార్థులు కూడా మాట్లాడారు.

తుని జిల్లాపరిషత్ బాలికలపాఠశాల ప్రధానోపాధ్యాయిని కుమారి బొండాడ కుసుమకుమారి విశేషతలను బహుమతులిచ్చారు అటలలో ఛాంపియన్ షిప్ సాధించిన చిరంజీవి గవరపాన సూర్యారావును, నాటకాలలో ఉత్తమ నటుడుగా ఎన్నికైన చిరంజీవి కన్నారావును అభినందించారు. తర్వాత విద్యార్థులు ఒక నాటికను ప్రదర్శించారు.

ఘనపురం పాఠశాల

ఘనపురం, మార్చి 15—ఘనపురం జిల్లా పరిషదున్నతపాఠశాల వార్షికోత్సవం 8, 9 తేదీలలో జరిగింది. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వెంకట రామారావు ఉత్సవాన్ని ప్రారంభించాడు. పాఠశాల వస్తువిదర్శనానికి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కిషన్‌రావు ప్రారంభోత్సవం చేశారు పత్రకృత్వ పోటీలకు శ్రీ నారాయణస్వామి అధ్యక్షతవహించారు.

రెండవ రోజున జరిగిన సమావేశానికి ప్రాంతీయ విద్యాశాఖాధికారి శ్రీ మీర్జా మహమ్మద్ బేగ్ అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కనకయ్య వివేదికను చదివారు, విద్యార్థిసంఘం కార్యదర్శి తమ వివేదికను సమర్పించారు.

శ్రీయుతులు రాఘవరాజు, హాలసర్వోత్తమరావు ప్రసంగించారు. జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డి బహుమతి ప్రదానం చేశారు. జిల్లా పరిషదు ఉపకార్యదర్శి శ్రీ ఎ. వెంకయ్య వినోద కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంలో బాలభటుల ప్రదర్శన ముదు, బాలికల ప్రదర్శనములు ఏర్పాటు చేయబడ్డాయి. శ్రీ దరస్వామి కృతజ్ఞత వెల్లడించారు. విద్యార్థులు 'దొంగదొరికాడు' 'తానొకటితలిస్తే' "నాటకం రేపవగా" నాటికలు రామదాసు, బాహుకుడు, లింగరాజు, (వరవిక్రయం) ఏకపాత్రాభినయములు ప్రదర్శించారు.

ఈ ఉత్సవాలు జయప్రదంగా జరగాలని శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం. టి. హయగ్రీవాచారి (ప్రాంతీయ సంఘాధ్యక్షులు) దివాకర్ల వెంకటావధాని, జిల్లా లెక్చరు సందేశాలు పంపించారు.

తిరుపతి

శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ ద్వితీయ వార్షికోత్సవం 13వ తేదీన జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ వెంకట్రామయ్య వార్షిక నివేదికను చదివారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ శ్రీ ఎస్. గోవిందరాజుల నాయుడు సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి వెంకట్రామయ్య బహుమతి ప్రదానం చేశారు.

ఈ సందర్భంలో అతిథులకు అల్పాహార విందు జరిగింది.

సభ ముగిసిన తర్వాత గుడుగాడ "కన్యాశుల్కం" నాటకం ప్రదర్శించారు.

జంగారెడ్డి గూడెం

పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డి గూడెం పరిషత్ హైస్కూల్ వార్షిక క్రీడానోత్సవాలు 9వ తేదీన జరిగాయి శ్రీ జి. ప్రసాద్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కొయ్యలగూడెం బి. డి. వో. శ్రీ ఎస్ దశరథ రామయ్య ఆటపాటలు విచిత్రవేషాలలో గెలుపొందినవారికి బహుమతులిచ్చారు. శ్రీ సి. హెచ్. శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

బాపట్ల

బాపట్ల అమెరికన్ మిషన్ బేసిక్ స్కూల్, మాధ్యమిక పాఠశాల 80 వ వార్షికోత్సవం పాఠశాల ఆవరణలో 12 వ తేదీన జరగింది. సభకు శ్రీ యు. సన్యాసిరావు అధ్యక్షత వహించారు.

కుమారి సి. హెచ్. కమలాదేవి బహుమతులు పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. మోసెస్ స్వాగతం చెప్పారు శ్రీ డి. సూర్యభగవానులు వందన సమర్పణ చేశారు. సభానంతరం శ్రీ ఎం. వి. సత్యనారాయణ దర్శకత్వాన విద్యార్థులు నాటకాలు ప్రదర్శించారు.

జాగర్లమూడి

బాపట్ల తాలూకా జాగర్లమూడిలోని ఆర్డగడ సుబ్బారావు మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం 9వ తేదీన జరిగింది. సభకు శ్రీ కొల్లా ఆంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జాస్తి వెంకట నరసయ్య, జమ్మలమడక సత్యనారాయణశర్మ ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుకూరి కొటయ్యచౌదరి నివేదికను చదివారు శ్రీ కొల్లా సుబ్బారావు బహుమతులు పంచిపెట్టారు. రాత్రికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్

విజయవాడ, మార్చి15— ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ రేట్‌పేయర్స్ అసోసియేషన్ కార్య నిర్వాహకవర్గ సమావేశం 17వ తేదీ సాయంత్రం మూడు గంటలకు గుంటూరులో సంఘాధ్యక్షులు శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారి భవనంలో జరుగనున్నట్టు సభ్యులు సకాలానికి రావలెనని నియమావళి అమోదించడం సంఘ రిజిస్ట్రేషన్ మునిసిపల్ చట్ట సవరణ మున్నగు విషయాలు చర్చించడమని వి ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తి తెలియజేస్తున్నారు.

ఆదిమ జాతులకు పాలపొడి పంపిణీ

నెల్లూరు జిల్లాలో శ్రీ వి. రాఘవయ్య ఆధ్వర్యాన త్వరలో ఏర్పాటు

నెల్లూరు, మార్చి 15— ప్రపంచ శిశు సంక్షేమ సంస్థవారు యివ్వడానికి వాగ్దానం చేసిన 3.5 లక్షల రూపాయల విలువగల పాలపొడిని మద్రాస్ రేవునుంచి నెల్లూరుకు రవాణా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిదివేల రూపాయలు మంజూరు చేసింది ఈ పాలపొడిని నెల్లూరుజిల్లాలోని ఎరుకల, యానాది, షెడ్యూలు జాతుల వారికి వినియోగిస్తారు.

ఈ పాలపొడిని పంపిణీ చేయడంలో ఆంధ్రరాష్ట్ర ఆదిమజాతి సేవక్ సంఘం అధ్యక్షుడు శ్రీ వెన్నెలంటి రాఘవయ్య ఆధ్వర్యం వహిస్తారు.

గోవాడ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం

గోవాడ, మార్చి 15— గుంటూరు జిల్లా గోవాడ గ్రామ పంచాయతీ నూతన భవనానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ పంచాయతికి శ్రీ తోలు రాఘవయ్య అధ్యక్షులు, సభకు శ్రీ మంతెన వెంకట్రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ పావులూరి శివరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో స్థానిక సంస్థల కార్మిక మహాసభలు

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మార్చి 15 — ఆంధ్ర మునిసిపల్, స్థానిక సంస్థల జాతీయ కార్మిక సంఘం సర్వసభ్య మండల సమావేశం ఇటీవల ఇక్కడ సంఘ అధ్యక్షుడు శ్రీ కలుగిరి రామారావు అధ్యక్షతన జరిగింది.

కార్మికుల సమస్యల గురించి శ్రీయుతులు ఎం. గంగులు, వి. అప్పారావు, ఎం. పోతరాజు, చిత్రపు పెదపెంకన్న, కె. నాగరాజు ప్రభృతులు ప్రసంగించారు.

అధ్యక్షుడు శ్రీ రామారావు ప్రసంగిస్తూ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి సుసంఘటితంగా కృషి చేయాలని ఉద్బోధించారు.

1963-64 సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీయుతులు కలుగిరి రామారావు అధ్యక్షుడు, పోతబత్తుల వెంకటరావు ఉపాధ్యక్షుడు. కె వి. వెంకటరావు కార్యదర్శి. కె. నాగరాజు సంయుక్త కార్యదర్శి, వి. గనిరాజు కోశాధికారి; మరో తొమ్మదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

విజయవాడ, మార్చి 15— ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లా శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, ఆయా జిల్లాలలో గ్రంథాలయోద్యమాభిమానుల సమావేశం లోగడ ప్రకటించినట్లు మార్చి 17 వ తేదీనగాక, 16 వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విశాఖపట్నంలోని శ్రీ సీతారామస్వామి వారి కోవెలవద్దగల శ్రీ కంభర్ల శ్రీరామమూర్తి (ఎం.ఎల్.ఎ) గారి భవనంలో జరుగుతుందని ప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణం తెలియజేస్తున్నారు.

శ్రీ పెనుమత్స సాంబశివరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు పాతూరి నాగభూషణం, మహీధర్ జగన్మోహనరావు, ఎదిరి చెన్నకేశవులు హాజరవుతారని కూడా ఆయన వ్రాస్తున్నారు.

తుమ్మపాలపంచాయతీలో పూర్తి పన్నులు వసూలు

తుమ్మపాల, మార్చి 15—విశాఖపట్నం జిల్లా తుమ్మపాల పంచాయతీలో 1962-63 సంవత్సరం తాలూకు అన్ని పన్నులు మార్చి 9 వ తేదీ నాటికే పూర్తిగా వసూలు అయ్యాయి. ఈ పంచాయతీజిల్లా మొత్తంలో ప్రథమ పంచాయతీగా వచ్చింది.

ఆకాశవాణి

ఆదివారం, మార్చి 17

(శక 1884 ఫాల్గుణ 19)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 సంగీత శిక్షణ, 7-30 ఆమరవాణి (హైదరాబాద్ నుంచి రిలే) 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: వేదునూరి కృష్ణమూర్తి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 పాలవెల్లి: పిల్లల కార్యక్రమం, మ॥ 12-30 కరంపాటి అక్కాజీరావు: వీణ, 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుంచి రిలే). 1-50 తెలుగులో వార్తలు, 3-00 తరుణ భారతి, (హైదరాబాద్ నుంచి రిలే). సా॥ 3-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం దేశభక్తి గేయాలు, 7-30 ఎస్. కనకం, దత్తాడ పాండురంగరాజు, వయోలిన్, యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం, 8-40 విరామ సంగీతం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-45 లలిత సంగీతం: బిన్నాల వెంకటేశ్వరరావు, 10-00 కంభంపాటి అక్కాజీరావు, వీణ, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ 7-45 సి హెచ్. భీమశంకరరావు: బయోలిన్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు, 8-30 సుబద్ధ సంగీతం, 8-45 పిల్లలకు పాటలు, ఇచ్చోంతేలిమే 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి: 1-50 తెలుగులో వార్తలు, 2-00 ప్రాదేశిక సుగమ సంగీత్, 2-20 బాలవినోదం (పిల్లల కార్యక్రమం, 3-00 తరుణ భారతి, యువజనుల కార్యక్రమం, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 వగరవాణి, 7-00 తెలుగులో వార్తలు. 7-15 ఖయాలి, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 చిత్రసీమ, 8-40 సి హెచ్. భీమశంకరరావు: బయోలిన్, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 10-00 సి హెచ్. భీమశంకరరావు: బయోలిన్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 బుర్రి లక్ష్మీనాయుడు, పి కృష్ణస్వామి: వయోలిన్, ఎ వెంకటే

అస్సాంలో వరద నిరోధక పథకాలు

150 లక్షలు అదనంగా కేటాయించినట్టు లోకసభలో మంత్రి శ్రీ అలగేశన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15—

అస్సాంలో వరద నిరోధక పథకాలకు ప్రత్యేక నిధులను కేటాయించినట్టు కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ సురేంద్రపాల్‌సింగ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం అస్సాం రాష్ట్రానికి సంబంధించిన అవసరాలను సదా పరిశీలిస్తూనే వున్నదనీ, దాని విషయంలో సానుభూతితో వ్యవహరించడానికే ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

ఈ మేడాదిలో 102 లక్షల రూపాయల అదనపు నిధి మంజూరు చేశామనీ, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 150 లక్షల అదనపు నిధి కేటాయించబడుతుందని ఆయన తెలిపారు.

శ్రీ హేమ్‌బారుబా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, బ్రహ్మపుత్రానదిలో వరదల నిరోధక తర్యల క్రింద త్రవ్వకం పని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనను కేంద్ర జల, విద్యుత్ కమిషన్ పరిశీలించినదనీ, అధిక వ్యయం దృష్ట్యా ఈ సూచనను ఆమోదించడం ప్రస్తుతానికి సాధ్యపడదని కమిషన్ తెలియజేసిందన్నారు.

శ్రీ శ్యామ్‌లాల్‌సరఫ్ ప్రశ్నకు శ్రీ అలగేశన్ సమాధానమిస్తూ, రాష్ట్ర ఇంజనీర్లు, కేంద్రజల, విద్యుత్ కమిషన్ సభ్యులు బ్రహ్మపుత్రానదీ లోయను వరదలనుంచి పరిరక్షించడానికి వీలుగా సమగ్ర పథకాన్ని రూపొందిస్తున్నారని చెప్పారు.

స్థానిక భవనాలలో విద్యుచ్ఛక్తి పొదుపు

రాష్ట్రపతి భవన్‌లో విద్యుచ్ఛక్తి, నీరు వాడకాన్ని తగ్గించడానికి వీలుగా తగు సూచనలు చేయవలసిందని రాష్ట్రపతి రాధాకృష్ణన్ తనను కోరినట్టు కేంద్రపర్యాటక, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ ఎమ్. ఎల్. ద్వివేది ప్రశ్నకు మంత్రి పై విధంగా సమాధానం చెప్పారు.

అంతకు ముందు శ్రీ మెహర్‌చంద్ ఖన్నా ఒక ప్రకటన చేస్తూ, కేంద్ర మంత్రుల గృహాలకు ఉచితంగా విద్యుచ్ఛక్తీ, నీరు సరఫరాను నిరోధించే పథకాన్ని ప్రభుత్వం విరమించుకున్నదని, 1962 మంత్రులు చట్టంలోని వేతనాలు, అలవెన్సుల సవరణ సమస్యపై అటువంటి నిరోధాన్ని అధికార పూర్వకంగా విధించడానికి వీలు లేదని తెలియజేశారు.

ఏ పరిస్థితిని పురస్కరించుకొని నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాను నిరోధించడానికి మంత్రి పూనుకొన్నారని శ్రీ వి. సి. బారువ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ విషయమై కొంతకాలం క్రిందట మంత్రులకు తాను లేఖలు వ్రాశానని, అప్పటినుంచి వారు పొదుపును పాటించడం జరుగుతున్నదని చెప్పారు.

బరాకార్ పట్టణంలో భద్రతలేని ప్రాంతాలు

అసన్‌సోల్ సమీపంలోని బరాకార్ పట్టణంలో కొన్ని ప్రాంతాలు భద్రత లేనివిగా వున్నాయనీ, రాష్ట్ర ప్రభుత్వం (పశ్చిమ బెంగాల్) ఆ ప్రాంతాలలో ఇళ్ళను నిర్మించడానికి అవకాశమివ్వకుండా తగు తర్యలు గైకొనాలని కేంద్రం సలహా యిచ్చినట్టు కేంద్ర గనులు, ఇంధనాల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నిన్న రాజ్యసభలో శ్రీ ఆల్వార్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

బరాకార్ పట్టణం పరిస్థితి తెలుసుకొనడానికి కొంతకాలం క్రిందట ప్రత్యేక కమిటీ నియమించబడిందనీ, ఆ కమిటీ చేసిన సిఫార్సులు ప్రస్తుతం అమలులో వున్నవనీ ఆయన పేర్కొన్నారు.

శ్రీ బి. డి. భోజ్‌గేడ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ గనులకంట్రోలు తత్తరువు సవరణ సమస్యపై ప్రకటించిన రీతిగా బొగ్గును లోడింగు చేయాలని గనుల యజమానులనీ, ఏజంటులను, లేదా మేనేజరును అడిగే అధికారాన్ని ప్రభుత్వం పొందినదని చెప్పారు. ఈ అధికారాన్ని పురస్కరించుకుని బొగ్గు కంట్రోలర్ తన తనిఖీ కార్యక్రమాలను మరింతగా పెంచివేయవచ్చునన్నారు.

నేతాజీ స్మారకచిహ్నం

నేతాజీ సుభాస్‌చంద్రబోస్ స్మారక చిహ్నాన్ని నెలకొల్పడానికి అనధికార సంస్థలవారు పూనుకున్న పక్షంలో ప్రభుత్వం హర్షించగలదని హోం శాఖలో మంత్రి శ్రీ ఆర్. ఎమ్ హజర్నవీస్ నిన్న రాజ్యసభ సమావేశంలో శ్రీ సీతారామ్ జైపురియా ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

స్మారక చిహ్నాలను స్థాపించే సమస్యలు సాధారణంగా అనధికార సంస్థలే చేపట్టడం సముచితమని మంత్రి సూచించారు.

లండన్‌లో ఇండియా ఆఫీసు లైబ్రరీ

బ్రిటిష్ రాణి న్యాయ సలహాదారులు ఇండియా లైబ్రరీ బ్రిటిష్ ప్రభుత్వానికే చెందుతుందని తెలిపినట్టుగా కామన్వెల్త్ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ జాన్‌టిల్నే ఇటీవల ప్రకటించినట్టు తనకు వార్తలు చేరినవనీ, ఇది ఎంతవరకు నిజమని శ్రీ దయాభాయ్ పటేల్ నిన్న రాజ్యసభలో ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ సమాధానమిస్తూ, శ్రీ టిల్నే ప్రకటనను గురించి వివరిస్తూ, ఇండియా పాకిస్తాన్‌లకు చెందిన ఆస్తిగా మైన ఆ సిగా దీనిని ప్రకటించారని అన్నారు.

దుర్గాపూర్‌లో బొగ్గు త్రవ్వకం యంత్రాల ఫ్యాక్టరీ

దుర్గాపూర్‌లో నిర్మిస్తున్న బొగ్గు త్రవ్వకం యంత్రపరికరాల ఫ్యాక్టరీ ఈ మేడాది ద్వితీయ భాగంలో ఉత్పత్తిని ప్రారంభించగలదని కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న రాజ్యసభలో శ్రీ పి కె కుమారన్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రాజస్థాన్ సరిహద్దులో ఇటీవల పట్టుబడిన పాకిస్తాన్ బండిబోటు దొంగలవద్ద ఆటోమాటిక్ రైఫిళ్ళు కలవని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ హజర్నవీస్ శ్రీ ఎ. బి. వాజపాయ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

వారికి ఆటోమాటిక్ రైఫిళ్లు ఏవిధంగా లభించినదనీ ఇంతవరకు తెలియ లేదన్నారు ఈ బండిబోటు దొంగలనుంచి అమెరికాలో తయారైన ఆయుధాలను స్వాధీన పరుచుకున్నమాట నిజమేనా? అని వాజపాయ్ ప్రశ్నించగా మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు వివాదం

అత్యయిక పరిస్థితి కారణంగా మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని ప్రస్తుతం చేపట్టబోమని హోం మంత్రి నిన్న రాజ్యసభలో ఒకపక్షపు వ్రాత పూర్వక సమాధానమిస్తూ తెలియజేశారు.

యూనివర్శిటీల స్థాపనకై "సమానా కట్టాన్ని" రూపొందిస్తున్న ప్రత్యేక సంఘం వైస్ ఛాన్సలర్‌ల నియామకం విషయంలో క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించే విషయమై పరిశీలిస్తున్నదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నిన్న రాజ్యసభలో శ్రీ ఎమ్ పి భార్గవ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1962-63 లో దేశంలో పంటలు

మొత్తం మీద సంతృప్తికరంగా వున్నట్టు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15—1962-63 సంవత్సరంలో మొత్తం మీద వ్యవసాయ ఉత్పత్తిసంతృప్తికరంగా వున్నట్టుకన్పిస్తున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ ప్రకటించిన నివేదిక వెల్లడిస్తున్నది.

అనుకూల వాతావరణ పరిస్థితులు వున్నా గత సంవత్సరం కంటె ఈ సంవత్సరం వ్యవసాయక ఉత్పత్తులు అధికంగా వుండగలవని కూడా ఆ నివేదిక వెల్లడించినది.

అత్యయిక పరిస్థితి దృష్ట్యా ఆహార వస్తువుల ఉత్పత్తి పథకాలను త్వరితగతిని అమలుజరపాలని రాష్ట్రాలను ఆదేశించినట్టు పరి. జొన్న, కాయ ధాన్యాలు, ప్రత్తి, మినె గి జలు, వంట్లు, కూరగాయలు అధికోత్పత్తికి పథకాలను రూపొందించి రాష్ట్రాలకు పంపినట్టు ఆ నివేదికలో ప్రకటించారు

ఎకరా రాలుబడి పథకం క్రింద వున్న జిల్లాలకు తోడు మరొక 40 జిల్లాలను ఎన్నిక చేశారు.

రసాయనిక ఎరువుల వాడకం పెరిగినదని కూడా ఆ నివేదిక వెల్లడిస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోను, గుజరాత్‌లో మరొక విశ్వవిద్యాలయంలోను వ్యవసాయ విస్తరణ విద్యా పథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆ నివేదికలో ప్రకటించారు.

పాకిస్తాన్‌లో కాశ్మీర్ దినోత్సవం

చాలా మందకొడిగా జరిగినట్టు వార్త

రావల్పిండి, మార్చి 15— పదమూడవ తేదీన పాకిస్తాన్ అంతటా కాశ్మీర్ దినోత్సవం జరపాలని ప్రతిపక్షాలు చేసిన నిర్ణయం ఏ మాత్రం ఉత్సాహవంతంగా అమలు జరుగలేదని తెలియవచ్చింది.

కాశ్మీర్ విభజన ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, స్లోగన్లతో జరగాలన్న తమ నాయకుల పిలుపుమేరకు ప్రతిపక్షాలు నిన్న కాశ్మీర్ దినోత్సవం జరపవలెనని సంకల్పించాయి.

ఇంతవరకు చేసిన సమాచారాన్ని బట్టి నిన్న రావల్పిండి, లాహోర్, హైదరాబాద్‌లలో మాత్రమే సభలు జరిగాయట

పాకిస్తాన్ ఆక్రమణ క్రిందవున్న కాశ్మీర్ ప్రాంతంలో ఈ దినోత్సవం జరుగలేదు.

అయితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం అధ్యక్షుడు ఖుర్షీద్ నిన్న ఒక సభలో మాట్లాడుతూ పశ్చిమ రాజ్యాలవారు కేవలం రెండు పక్షాలను సమానంగా చేయడం పట్లనే శ్రద్ధవహించి, ఆ ప్రాంతపు ప్రజల ఇష్టాయిష్టాలను గమనించకపోతే వారి చిత్తశుద్ధిని శంకించవలసి వస్తుందన్నారు.

ఇండియాపట్ల సోవియెట్ ప్రజల స్నేహభావం

సర్వత్రా కానవస్తున్నట్టు లోకసభ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15—

భారతదేశం పట్ల, సోవియెట్ రష్యాలో స్నేహ సుహృద్భావాలు సర్వత్రా ప్రస్ఫుటమవుతున్నట్టు ఇటీవల ఆ దేశంలో భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడుగా పర్యటించి వచ్చిన లోకసభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ తెలిపారు.

పార్లమెంటరీ అధ్యయన బ్యూరో ఆధ్వర్యాన నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన సోవియట్‌రష్యా పర్యటన అనుభవాలను వివరిస్తూ పై విధంగా తెలియజేశారు.

శాంతి, సహజీవనం పట్ల రష్యన్ ప్రజలకు ఎంతో విశ్వాసం వున్నదనీ, ఇండియా ఆర్థికాభివృద్ధికి సహాయం చేయడంలో కూడా ఎంతో ఆసక్తిని చూపిస్తున్నారనీ ఆయన అన్నారు

సోవియెట్ రష్యా కమ్యూనిస్టుదేశమైనా, చైనాకంటే భిన్నమయినదనీ, చైనీయుల లాగా, కమ్యూనిజాన్ని ఎగుమతి చేయడంలో రష్యన్‌లకు విశ్వాసం లేదని ఆయన చెప్పారు.

తమ దేశంలో ఆర్థికాభివృద్ధిపై కేంద్రీకరించడం ద్వారా వారు, ప్రజాస్వామిక రాజ్యాలతో పోటీ పడగలమని విశ్వసిస్తున్నారనీ, వ్యావసాయకంగాను, పారిశ్రామిక రంగాలలోను వారు గణనీయమైన పురోభివృద్ధిని సాధించారనీ సర్దార్ హుకుమ్‌సింగ్ వివరించారు.

ఈ శక్తికి, శ్రమించి పనిచేయడంలో వున్న అసలు రహస్యమేమిటని ఒక రష్యన్ పౌరుని మా ప్రతినిధివర్గ సభ్యులొకరు ప్రశ్నించారు. "ఒక పక్షం, రెండు యుద్ధాలు" అని ఆయన జవాబు చెప్పాడని సర్దార్ హుకుమ్‌సింగ్ ఈ సందర్భంలో పేర్కొన్నారు.

అత్యయిక పరిస్థితులోనే నిద్రాణమైన శక్తులు జాగృత మవుతాయనీ, జాతీయ పురోభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడగలవనీ ఆయన చెప్పారు.

శత్రువుపట్ల మావికి సోవియెట్ రష్యాలో పెద్దమొత్తం వ్యయపరుస్తారని ఆయన వెల్లడించారు.

ఇంజనీరింగ్, శాస్త్రీయ అభివృద్ధిని ఆయన ప్రస్తావించి, సోవియెట్ రష్యాలో ఒక అనుపత్రిలో ఆపరేషన్ జరుగుచుండగనే, ఆ అనుపత్రి భవనాన్ని మరొకచోటకు తరలించగలరని ఆయన వెల్లడించారు.

లెనిన్‌గ్రాడ్‌లో హిందీపాఠశాలవున్నదనీ అక్కడ విద్యార్థులు హిందీలో ఆయనను ఆహ్వానించారనీ సర్దార్ హుకుమ్‌సింగ్ తెలియజేశారు.

ఆయన తమ మంగోలియా పర్యటనను ప్రస్తావించి మంగోలియాలో చైనా కంటె రష్యా ప్రభావం అధికంగా వున్నదని అన్నారు.

మంగోలియా పారిశ్రామికాభివృద్ధి అయిన్ని ఎంతో తక్కువగా వుండేదనీ కూడా సర్దార్ హుకుమ్ సింగ్ పేర్కొన్నారు భారత నాయకులపట్ల మంగోలియాలో ఎంతో గౌరవం వున్నదనీ, మన దేశంతో స్నేహిత సంబంధాలను ఏర్పాటు చేసుకొనాలని వారు వాంఛిస్తున్నారనీ ఆయన వివరించారు.



పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వలికి చెందిన శ్రీ వెలమాటి శ్రీమన్నారాయణమూర్తిచౌదరి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు రక్షణ నిధికి విరాళ మందజేస్తున్న దృశ్యం

పెట్రోల్ పరిశ్రమపై ప్రభుత్వ విధానం

సవరించవలసిన అవసరం లేదని రాజ్యసభలో శ్రీ మాలవీయ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 15—

పెట్రోల్ విషయంలో ప్రస్తుతం అనుసరిస్తున్న ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో ఎట్టి మార్పు వుండబోదని గనుల, ఇంధనం శాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవీయ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్ నాలుగవ వార్షిక నివేదికపై జరుగుతున్న కర్చలో జోక్యం చేసుకొంటూ ప్రభుత్వ విధానాలను సవరించవలసిన అవసరం ఇప్పటివరకు కానరాలేదని ఆయన స్పష్టం చేశారు.

"ఆ విధానాన్ని సవరించడం లేదు. నేత క్షేమం గృష్ట్యా, సమాజ క్షేమం దృష్ట్యా, పెట్రోల్ పరిశ్రమ ప్రభుత్వ రంగంలోనే వుంటుంది" అని ఆయన అన్నారు.

దక్షిణాదిలో నిర్మించదలచిన నాలుగవ పెట్రోల్ శుద్ధి కర్మాగారం ప్రభుత్వ రంగంలోనే వుంటుందనీ, ఇందులో కేంద్ర ప్రభుత్వానికి నూటికి 51 వంతుల వాటాలు వుండగలవని ఆయన అన్నారు.

ఈ విషయమై అమెరికన్ సంస్థతో సంప్రతింపులు జరుగుతున్నవనీ, దాన్ని ఎక్కడ నెలకొల్పేదీ చెప్పజాలమనీ శ్రీ మాలవీయ అన్నారు.

ఇందులో మిగిలిన 49 వాటాలు ప్రయివేట్ రంగంలో వుండడం ఆందోళన కరమైన వార్తలని శ్రీ భూపేశ్ గుప్తా పేర్కొనగా ఇందువల్ల పారిశ్రామిక విధానానికి దెబ్బతగలదని మంత్రి సమాధానమిచ్చారు.

ప్రభుత్వ రంగంలోని పెట్రోల్ శుద్ధి కర్మాగారాల నిర్వహణ ఒక స్థాయికి చేరుకొనలేదని అంగీకరిస్తూ శ్రామిక దళంలో ఈ లోపాలు సహజమని ఆయన అన్నారు.

బొంబాయిలోని పెట్రోల్ శుద్ధి కర్మాగారాల విస్తరణకు అత్యయిక పరిస్థితికి సంబంధంలేదని మంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం ఈ శుద్ధి కర్మాగారాలు ఏడాదికి 60 లక్షల టన్నుల పెట్రోల్‌ను శుద్ధి చేస్తున్నవనీ, ఇప్పుడు వాటి శక్తిని కోటి టన్నులకు పెంచాలని యోచిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

ఈ విధంగా జరిగితే బరౌని శుద్ధి కర్మాగారం భవిష్యత్తు దెబ్బతినగలదని ఆయన వివరించారు.

బొంబాయి పెట్రోలు శుద్ధి కర్మాగారాలు 1956 నుంచి 1960 వరకు నిరంతరం అభివృద్ధి చెందుతూనే వున్నవని ఆయన అన్నారు.

పెట్రోల్‌పై ప్రభుత్వ యాజమాన్యం వుండవలెనన్న ప్రభుత్వ విధానంలో ఎట్టి మార్పులేదని ఆయన అన్నారు.

దీనిపై చర్చను శ్రీ అచ్చుత అరోరా (కాంగ్రెసు, యు పి) ప్రారంభిస్తూ రెండవ పెట్రోల్ శుద్ధికర్మాగారం పని త్వరితం చేయడానికి ప్రభుత్వం తగు తర్యలు తీసుకొనాలని సూచించారు.

దక్షిణాదిలో నిర్మించనున్న నాలుగవ శుద్ధి కర్మాగారం విషయంలో విదేశీయుల సహకారాన్ని తీసుకొనడాన్ని ఆయన వ్యతిరేకించారు.

చైనా దురాక్రమణ దృష్ట్యా పెట్రోల్ అవసరాలు పెరిగినవని శ్రీ కమల్ కుమార్ చోర్డియా అన్నారు. దీన్ని దృష్టిలో వుంచుకొని పెట్రోల్ నిల్వలను చేకొనడానికి కాయకస్తులు కృషి చేయాలని ఆయన సూచించారు.

పెట్రోల్ పరిశ్రమను జాతీయం చేయడం ద్వారా రక్షణకాలపరిశ్రమగా రూపొందించాలని శ్రీ భూపేశ్‌గుప్తా సూచించారు నాలుగవ శుద్ధి కర్మాగారాన్ని కేరళలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

గుజరాత్, అస్సాం రాష్ట్రాలలో త్రవ్వకం కార్యక్రమం

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ తన్వక యంత్రాలను సమకూర్చుకొనడం ద్వారా అస్సాం, గుజరాత్ రాష్ట్రాలలో త్రవ్వకం కార్యక్రమాన్ని ఎక్కువ చేయాలని పెట్రోల్, సహజవాయువు కమిషన్ నిశ్చయించిందని మంత్రి శ్రీ మాలవీయ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

అమెరికాకు ఇండియా వస్త్రాల ఎగుమతులు

ఆంక్షల విధింపు పట్ల ఢిల్లీ అసంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 15—

భారతీయ వస్త్రాల దిగుమతులపై ఆంక్షలు విధించడానికి అమెరికా ప్రభుత్వం నిర్ణయించినందుకు, ప్రభుత్వం తీవ్రంగా విచారిస్తున్నదని అంతర్జాతీయ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ సుబోధ్ హన్సదా ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ భారతీయ వస్త్రాల ఎగుమతులు అభివృద్ధి చెందుతున్న సమయంలోను, అమెరికావంటి దేశాలలో ఎగుమతులను స్వీకరించడానికి చక్కని అవకాశాలు లభించిన సమయంలోను, వాషింగ్టన్ ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించినదని అన్నారు.

ఆంక్షలను సవరించడానికి తగు చర్యలు గైకొనవలసిందిగా భారత ప్రభుత్వం అమెరికాను కోరిందని చెప్పారు.

ఎగుమతి, దిగుమతి సమస్య అంతర్జాతీయ విధానానికి సంబంధించినట్టిది కాబట్టి ఈ విషయంలో తా మెట్టి సహాయం చేయగలమని అమెరికా ప్రభుత్వం సమాధానం చెప్పిందని శ్రీ షా తెలియజేశారు.

అమెరికాకు వివిధ రకాల వస్త్రాలను ఎగుమతి చేస్తున్న అన్ని దేశాలకు ఈ ఆంక్షలు వర్తిస్తాయని అమెరికా వర్తమానం పంపినదని ఆయన అన్నారు.

గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మన దేశంనుంచి అమెరికాకు సాలీనా జరుగుతున్న వస్త్రాల ఎగుమతులు 32 మిలియన్ల (320 లక్షలు) గజాలనుంచి 70 లక్షల గజాలకు పడిపోయినవనీ అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు.

అమెరికా జాతి పరిశ్రమకు ఇండియా, వస్త్రాల ఎగుమతులు విఘాతం కలిగిస్తున్నవనే భావంతో అమెరికా ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించినదా? అనికూడా శ్రీ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ షా సమాధానమిస్తూ, మన ఎగుమతులు ఇంతకు పూర్వం అధికంగా వున్నమాట నిజమేనన్నారు.

1958 59 లో భారతీయ వస్త్రాలు 300 నుంచి 320 లక్షల గజాల మేరకు అమెరికా ఎగుమతి చేసుకున్నదనీ 1960-61 లో ఇవి బాగా పడిపోయినవనీ చెప్పారు.

కాని తిరిగి 1962-63 లో ఎగుమతులు బాగా పుంజుకుని 300 నుంచి 350 లక్షల గజాల మేరకు హెచ్చినవనీ, సరిగా ఈ సమయంలోనే అమెరికా ఆంక్షలు విధించిందనీ మంత్రి తెలిపారు.

ఇతర దేశాలకంటే మన దేశానికి అమెరికా ఎట్టి ప్రత్యేకత చూపలేదని అన్నారు.

అయితే ఈ ఆంక్షలు తాత్కాలికమైనవనీ భారత ప్రభుత్వం భావిస్తున్నదనీ శ్రీమతి సావిత్రి నగమ్ ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు.

శాంతియుత సహజీవనం

ఇండియాకు ప్రగాఢ విశ్వాసం వున్నట్టు ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15— సహజీవన సిద్ధాంతంపట్ల, అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కొనడంపట్ల, స్వాతంత్ర్య పరిరక్షణపట్ల ఇండియాకు ప్రగాఢ విశ్వాసమున్నదని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ మొన్న రాత్రి ఇక్కడ పునరుద్ఘాటించారు.

తన భూభాగంపై దురాక్రమణ జరిగినప్పటికి ఇండియా శాంతియుత సహజీవన విధానాన్ని విడనాడబోదని ఆయన చెప్పారు

మార్షల్ షావరీ గౌరవార్థం రాష్ట్రపతి భవనంలో జరిగిన విందులో డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ, అఫ్ఘనిస్తాన్‌వలనే వ్యక్తి స్వాతంత్ర్యం, సమానత్వం, న్యాయం మొదలైన వాటిపై ఆధారపడిన తన జీవన విధానం పరిరక్షణకు ఇండియా దృఢ నిశ్చయమై వున్నదని అన్నారు.

ఇండియా అఫ్ఘనిస్తాన్‌లమధ్య అనాదినుంచి సంబంధ బాంధవ్యాలు వున్నవనీ, ఈ సంబంధాలను పటిష్టం చేసుకొనవలసి వుందనీ ఆయన చెప్పారు.

అగ్నేయ రైల్వేలో రైళ్లప్రయాణకాలం తగ్గింపు

రైలు మార్గాలు మెరుగుపడినందున ఈ నిర్ణయం జరిగినట్టు ప్రకటన

కలకత్తా, మార్చి 15 — రైలు మార్గాలను మెరుగు పరచినందున, వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి రైళ్ళ ప్రయాణ కాలం తగ్గించనున్నట్టు అగ్నేయ రైల్వేవారు విడుదలచేసిన ఒక ప్రకటన ద్వారా తెలియస్తున్నది

బొంబాయి మెయిల్ ప్రయాణ కాలాన్ని, హౌరా, నాగపూర్‌లమధ్య ఒక గంట తగ్గించారు. అదేవిధంగా మద్రాసు మెయిల్ ప్రయాణకాలాన్ని హౌరా వాల్తేరుల మధ్య 45 నిముషాలు తగ్గించారు.

ఆర్థికాయిక స్థితివల్ల అదనపు బోర్డింగ్ గ్రాంటుల నిలుపుదల

—అసెంబ్లీలో విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 15—

వసతి గృహాలలోని అనాథ శరణాలయాలలోని పిల్లలకు మంజూరు చేసే బోర్డింగ్ గ్రాంటును 8 నుంచి 10 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం నిశ్చయించినప్పటికీ, ఆర్థికాయిక పరిస్థితివల్ల దాని అమలు నిలుపుదల చేసినట్టు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

అసెంబ్లీలో నేటి ప్రశ్నోత్తర సమయంలో శ్రీ పి. అంజిరెడ్డి ప్రశ్నకు బదులు చెబుతూ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఈ విషయాన్ని వెల్లడించారు.

మరొక ప్రశ్నకు విద్యా మంత్రి సమాధానమిస్తూ 1961-62 వ సంవత్సరంలో 56 మంది కాలేజి విద్యార్థులకు యోగ్యతను బట్టి స్కాలర్ షిప్పులను మంజూరు చేసినట్టు, 358 దరఖాస్తులను తిరస్కరించారని తెలియజేశారు.

శ్రీ వావిలాల: విద్యార్థుల పేట కొందరు వ్యక్తులు హాజరై, సొమ్ములను తీసికొని వెళుతున్నారట. ఆ డబ్బు అసలు విద్యార్థులకు చేరడంలేదట. కావున స్కాలర్ షిప్పులు సరాసరి విద్యాసంస్థకు వెళ్ళే ఏర్పాటు చేస్తారా?

మంత్రి: ఇప్పటి విధానమే ఉత్తమమైనది ఏమైనప్పటికీ మీరు ఏమైనా లిఖిత పూర్వకంగా సూచన చేస్తే దాన్ని మేము పరిశీలిస్తాము.

హైదరాబాద్ వ్యాయామ కళాశాలలో స్టయిపెండులు

హైదరాబాద్‌లోని వ్యాయామ కళాశాలలోని విద్యార్థులకు స్టయిపెండులను చెల్లించకపోవడాన్ని గురించి అసెంబ్లీలో నేడు 74 వ నిబంధన ప్రకారం శ్రీ ఏ. సర్వేశ్వరరావు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

వివిధ విషయాలపై సూచన లివ్వడానికి కాలేజిలో నేటి వార్డెన్‌ను నియమించలేదనీ, హాస్టల్‌ను మూసివేశారనీ, అందువల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ సభ్యుడు తన తీర్మానంలో పేర్కొన్నారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సమాధానమిస్తూ, స్టయిపెండ్‌లను ఆర్థిక శాఖ మంజూరు చేయడంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు.

హాస్టల్ విషయంలో విద్యార్థులు అయిదు మాసాలు తమ చార్జీలను చెల్లించలేదనీ, భోజనం విభాగాన్ని మూసివేశారనీ, లేడీ డాక్టర్ రాజీనామా చేశారనీ, అందుచేత డాక్టరే అవసరమైన అన్ని సూచనలు ఇస్తున్నారనీ, పాఠ్య ప్రణాళికకు సంబంధించి నంతవరకు ఏమీ అవరోధాలు లేవనీ మంత్రి తెలిపారు.

పారిశ్రామిక ఉత్పత్తి

1962 లో నూటికి ఎనిమిది వంతులు పెరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15—గత సంవత్సరం జనవరి, సెప్టెంబరు నెలల మధ్య దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి, క్రితం సంవత్సరంలో అదే కాలంలో పోల్చి చూచినట్టయితే నూటికి ఎనిమిది వంతులు పెరిగినదని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రకటించిన నివేదిక వెల్లడిస్తుంది.

జనవనార ఉత్పత్తులు, ఉన్ని వస్త్రాలు, ఉక్కు, అల్యూమినియం, యంత్ర పరికరాలు, రైల్వే వ్యాగన్లు విద్యుచ్ఛక్తి, మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్స్, కేబుల్స్, వైర్లు, ట్యూబులు, మున్నగు పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి పెరిగినవి.

శ్రీశైలంలో ఉగాది కళ్యాణ మహోత్సవం

శ్రీశైలం, మార్చి 15— శ్రీశైలమహాక్షేత్రంలో అనాది నిర్ణయం జరుపబడుతున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఉగాదికళ్యాణ మహోత్సవం 26 వ తేదీన జరుపబడనున్నట్టు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ డి సీతారామయ్య తెలియజేస్తున్నారు.

ఆంధ్రలో ప్రప్రథమ విడుదల
ఉత్తర హిందూదేశమంతటా విజయయాత్ర సాగిస్తున్న గమువురాని అమ్మాయి కథ, ఏకిని బోధించే ఉత్తమ సంగీత చిత్రం — సకుటుంబంగా చూడండి.
విజయవాడ — శేష్ మహల్‌లో
నేడే (16—3—63) మ్యాట్నీలో ప్రారంభం
మోహన్ నైగల్‌వారి అన్‌పఢ్ (హిందీ చిత్రం)
మాలాసిన్హా, బాలరాజ్ సహాని, దర్శేందర్, శశికళ, దూమాల్, నజీర్ హుస్సేన్ మొ॥
డైరెక్షన్: మోహన్ కుమార్ : : మ్యూజిక్: మదన్ మోహన్
సినిమాస్కోప్ రిలీజ్.
NAVIN.

3 వ వారం
ప్రసూనా పిక్చర్సు వారి...

బంగారం
మాటలు: మహారథి • పాటలు: వేణుగోపాల్ • సంగీతం: ఘంటసాల
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు • నిర్మాత: కె. అచ్యుతవర్ధన్ రావు
వాణి రిలీజ్
REVATHI
వెండితెర నవల. వెల 60 న. పై. ప్రతులకు: అరుణ కమల్ పబ్లిషర్స్, విజయవాడ-2.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers